కరీంనగర్ వార్త

ఆదివారం 1, జనవరి 2023 16 పేజీలు

## మంత్రి కొప్పుల ఈశ్వరన్న సిడి ఆవిష్కరణ




16లో...

# సరికొత్త ఆశలతో..! 2023



## నూతన సంవత్సరంలోకి

### 2022కి వీడ్కోలు... 2023కు ఘన స్వాగతం

### అర్ధరాత్రి కేకులు కట్ చేసి వేడుకలను జరుపుకున్న యువత

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి చిందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ... కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన బెస్టు ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్‌లు, బార్‌లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి.

2లో...



# రైతుబంధు పట్టా ఉంటేనే.. సాయం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** ప్రస్తుతం యాసంగి సీజన్ పంట పెట్టుబడి సాయం పొందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రైతులకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 20 వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు కూడా రైతుబంధు సాయం అందించేందుకు సడలింపులు ఇచ్చింది.

2లో..

డిసెంబర్ 20లోగా పాస్‌పుస్తకం పొందిన వారే అర్హులు

రైతుబంధు నమోదుకు జనవరి 7 వరకు గడువు

యాసంగికి రైతుల ఖాతాల్లో నిధులు జమ

### ఆధునాతన సౌకర్యాలతో

# ఆర్టీసి లాభాలను గడించాలి



16వ పేజీలో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చెర్చడం మాత్రమే కాకుండా ఆధునాతన సౌకర్యాలు కలిగిన వాహానాలను ఆర్‌టిసి నడిపిస్తూ లభాలను గడించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. శనివారం కరీంనగర్ టిఎస్‌ఆర్‌టిసి డిపో 2 లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన బిఎస్-6 సూపర్‌లగ్జరీ బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జెండా ఊపి బస్సునుప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యధునిక సాంకేతికతతో కూడిన సరికొత్త బిఎస్-6 సూపర్‌లెగ్జరీ 50 బస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు.

## బైరి నరేష్‌పై పిడి యాక్టు నమోదు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పిడి యాక్టు నమోదు చేయాలని బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం మండలశాఖ అద్యక్షులు సింహచలం శ్రీమాన్ ప్రభాకరచార్యులు అన్నారు. ఈ మేరకు మండలతహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. కోట్లమంది ఆరాదించే అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ అర్చన పురోహిత సంఘం కోశాధికారి జనగామ సత్యనారాయణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అధిక ధరలతో వంట నూనెల కొరత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా వంట నూనెలు ప్రధానంగా నువ్వులు, వేరుశెనగ, పొద్దు తిరిగుడు నూనె విత్తనాల కొరత ఏర్పడటం వలన కుల వృత్తి కుటీర పరిశ్రమదారులైన గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల జీవనోపాధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని, వినియోగదారులకు సాంప్రదాయబద్ధంగా లభిస్తున్న కట్టెగానుగ నూనెల కొరత ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కం మారుతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనాదిగా సంప్రదాయబద్ధంగా వస్తున్న గాండ్ల కుల వృత్తి ఎద్దులచే గాను గాడించి నూనె విత్తనాల నుంచి నూనె తీయు కుటీర పరిశ్రమదారులపై మారుతున్న కాలానికి అనుగుణంగా నూనె తీయు ఆధునిక మర మిల్లుల ప్రవేశంతో ఎద్దుగానుగలచే కులవృత్తితో జీవనోపాధి పొందుతున్న గాండ్ల కుల వృత్తిదారులపై షెరా ఘాతమైన కులవృత్తి అంతరించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట నూనెల ధరలకు, నువ్వులు, వేరు శెనగ, పొద్దు తిరుగుడు, ఆవ, కొబ్బరి వంట నూనెల విత్తనాల ధరలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యకరమైన వంట నెనెల కొరత తీర్చేందుకు ప్రభుత్వ పరంగా ఆయిల్ ఫామ్ సాగుకు విశేష ప్రచారంతో ఇస్తున్న రాయితీలు వంట నూనెలు పండించే రైతులకు కూడా ఇవ్వాలని, ఈ దిశగా రైతు సంఘాలు వారు ప్రభుత్వాన్ని కోరాలని కుటీర పరిశ్రమ నూనె ఉత్పత్తిదారులు తరుపున జక్కం మారుతి కోరారు.

## బైరి నరేష్‌పై పిడియాక్ట్ నమోదు చేయాలని ఫిర్యాదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

హిందూ దేవుతలను కించపరుస్తూ.. హిందువుల మనోభావాలను



దెబ్బతీసేలా మాట్లాడిన బైరి నరేష్ అనే నాస్తికుని వ్యాఖ్యలను ఖండిస్తూ, అతనిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్‌కు యైటింక్లయిన్‌కాలనీ అయ్యప్ప దేవాలయం సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు శనివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కమిటీ సభ్యులు గంట ప్రభాకర్ రెడ్డి, కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, స్టాలిన్ గౌడ్, వీరారెడ్డి, కండెం సురేష్, విజేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు విజయ రామ శర్మ, బద్రి దేవేందర్, కొండిళ్ల రాయమల్లు, తంగలపల్లి కొమురయ్య, లింగమూర్తి, పరకాల ప్రశాంత్ గౌడ్, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులున్నారు.

## పంచాయితి కార్మికులకు దుప్పట్లు పంపిణి చేసిన పురోహితుడు

చొప్పదండి ప్రభాతవార్త:



పారిశుద్య పనులను చేస్తూ గ్రామ పరిశుభ్రత పచ్చదనం కోసం విశేషంగా కృషి చేస్తున్న పంచాయితి కార్మికులకు అ గ్రామ ప్రసన్నంజనేయస్వామి ఆలయ అర్చక పురోహితుడు చొప్పదండి బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అద్యక్షులు శ్రీమాన్ యస్ ప్రభాకరాచార్యులు దుప్పట్లు, బట్టలను పంపిణి చేశారు. శుక్రవారం ఆర్నకొండ మేజర్ పంచాయితి గ్రామ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి పంచాయితి పాలక వర్గం గ్రామ పెద్దల సమక్షంలో ఇరువై వేల రూపాయల విలువైన దుప్పటలను బట్టలను అందజేశారు. కార్మికులకు చలికాలంలో ఉపయోగపడేవిధంగా బ్లాంకెట్ లు, లుంగిలు టవల్స్, చీరెలను 15 మందికి ఉచితంగా అందజేశారు. ఆర్నకొండ మేజర్ పంచాయితిని ఆదర్శ పంచాయితిగా మలుచటంలో పాలకవర్గంతోపాటు కార్మికుల సేవలు విలువైనవని అన్నారు. కార్మికుల కుటుంబాల్లో జరిగే వివాహాలను కూడా సంభావన లేకుండా ఉచితంగా చేస్తానని ఆయన ప్రకటించారు. పంచాయితి కార్మికులకు దుప్పట్లు పంపిణి చేయటం అభినందనియమని గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు గాండ్ల రవీందర్, కాటం రాములు, రాపెల్లి ఐలయ్య, రాపెల్లి శ్రీనివాస్, బొంగోని అంజయ్య, మార్కెట్ కిటి డైరెక్టర్ వడ్లూరి భూమయ్య, సిపెల్లి గంగయ్య, గ్రామ పంచాయితి సిబ్బంది కార్యదర్శి పాల్గొన్నారు.

## నలుగురికి సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో పని చేస్తున్న నలుగురు ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ద్వారా వివిధ కేటగిరిల వారిగా పదోన్నతి ఉత్తర్వులు జారీ కాగా జిఎం కల్వల నారాయణ తన ఛాంబర్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియాలో డిసెంబర్ 31 నాటికి మొత్తం 196 మందికి ఎస్‌ఎల్‌పి ద్వారాపదోన్నతి ఉత్తర్వులు అందించడం జరిగిందని తెలిపారు. ఉత్తర్వుల ప్రకారం పెరిగిన ఇంక్రిమెంట్స్ జనవరి నుంచి వారికి అమలులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, సీనియర్ పర్సనల్ అధికారి నరేన్ చక్రవర్తి, గుర్తింపు సంఘం జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ పీవో దేవాచారి, అన్వేష్, చారి తదితరులున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు, యూని యన్ నాయకులకు, పుర ప్రముఖులకు, కాంట్రాక్టు కార్మికులకు, పరిసర గ్రామాల ప్రజలకు 2023 నూతన సంవత్సర శుభా కాంక్షలను జిఎం ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సంవత్సరంలో వార్షిక లక్ష్యాల సాధనవైపు పయనిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికి శుభం కలగాలని ఆకాంక్షించారు.

## నేరాలు-దారుణాలు

## అయ్యప్పను విమర్శించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పట్టణానికి చెందిన అయ్యప్పస్వాములు రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ లబ్ధికోసం హిందూ సాంప్రదాయంతో పాటు అయ్యప్ప దేవుడిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేసిన నిందుతుడు బైరి నరేష్‌ను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బైర నరేష్‌పై పిడి యాక్ట్ అమలు చేసి జీవితాంతం జైల్లో ఉండేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలపై హిందువులంగా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఎస్సై ఉపేందర్‌కు అయ్యప్పలంతా కలిసి ఫిర్యాదు చేశారు.

## సుల్తానాబాద్ సొసైటీ సేవలు అద్భుతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని వికారాబాద్ జిల్లా ధరూర్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో డైరెక్టర్లు సందర్శించారు. సుల్తానాబాద్ సంఘం వాటర్ ప్లాంట్, సూపర్‌మార్కెట్, సంఘం సేవలను కొనియాడి సంతోషం వ్యక్తం చేశారు. వీరి వెంట కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ వుచ్చిడి మోహన్‌రెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ సత్యనారాయణరావు, జనరల్ మేనేజర్ ప్రభాకర్‌రెడ్డి, డెవలప్‌మెంట్ అధికారి సత్యనారాయణరావు, సుల్తానాబాద్ కేడీసీసీబి మేనేజర్ శశిధర్‌రావు, సొసైటీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డైరెక్టర్ బండ గోపాల్, సొసైటి సిబ్బంది శ్యామ్‌సుందర్, రాజు, నాగరాజు, జయంతి, ప్రవీణ్‌సంధ్య, మహేష్, సరిత, రమ, విజయ, సంధ్య పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన వి.రాధాక్రిష్ణ రావు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా



స్థానిక జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన వి.రాధాక్రిష్ణ రావు వివిధ హోదాల్లో సింగరేణి సంస్థకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అధికారుల సంఘం తరుపున చంద్రమౌళి, డిజిఎం సివిల్ ధనుంజయ, ఏరియా పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, ఐటి మెనేజర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, జిఎం ఆఫీస్ సిబ్బంది, తదితరులున్నారు.

# భైరి నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

కథలాపూర్, ప్రభాతవార్త

మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్‌లో నాస్తిక సంఘం నాయకుడు భైరి నరేష్ హిందూ దేవుళ్లను, అయ్యప్పస్వామిని కించపరిచేలా మాట్లాడడంపై అయ్యప్పస్వాములు, హిందూ సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూసేన ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తాకోకో చేపట్టారు. హిందూ ద్రోహుల్లారా ఖబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం భైరి నరేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన అతడిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మాన్ని కించపరచడం, హిందూ దేవతలను దూషించడం కొందరూ హిందూ వ్యతిరేకులకు ఫ్యాషన్‌గా మారిందని, అటువంటి వారిని



కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, అమర్నాథ్, శివ, మహేష్, శ్రీనివాస్, సత్యం, మహేష్, తారక్, ప్రమోద్, వినీత్, వెంకటేష్ అనీల్‌రెడ్డి, ప్రశాంత్, రాహుల్, రాజు, రోహిత్, అజయ్, రవీందర్‌రెడ్డి, వినోద్, ప్రణీత్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్‌నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రముఖ ఫోటోగ్రాఫర్, పాత్రికేయులు చలిగంటి వినోద్ గురుస్వామి ఇంట్లో అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్పస్వామి ఉత్సవమూర్తుకి పంచామృతాభిషేకాలు, ప్రత్యేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కోరుట్ల ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాపరులకు, భక్తులకు అల్పహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు చిదురాల నారాయణ, గడ్డం మధు, గెల్లె శ్రీనివాస్, బట్టు హరికృష్ణ, అంబటి శ్రీనివాస్, క్యాతం ప్రసాద్ , శ్రీను, తోట రాజు, జుంబర్తి రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్ ఆధ్వర్యంలో పట్టణంలోని 16వ వార్డుకు చెందిన సంబంధించిన 50మంది యువకులకు ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పొట్ట సురేందర్, శ్రీకాంత్, ఆనంద్, బృహదీశ్వర్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

మేడిపల్లి, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను మెట్‌పల్లి ఎస్‌డీపీఓ రవీంద్రరెడ్డి సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. వారి వెంట సీఐ రాజశేఖర్‌రాజు, మేడిపల్లి ఎస్సై సుధీర్‌రావు, కోరుట్ల ఎ స్సైలు సతీష్, శ్యామ్‌రాజు తదితరులున్నారు.

## ఘనంగా "అన్నకూటీతోత్సవం"

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాలో భాగంగా శనివారం ఉదయం "అన్నకూటీతోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆండాల్ గోష్టి బృందం, భక్తులు, మహాళలు పాల్గొన్నారు.

## భైర నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

కథలాపూర్, ప్రభాతవార్త



మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్‌లో నాస్తిక సంఘం నాయకుడు భైరి నరేష్ హిందూ దేవుళ్లను, అయ్యప్పస్వామిని కించపరిచేలా మాట్లాడడంపై అయ్యప్పస్వాములు, హిందూ సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూసేన ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తాకోకో చేపట్టారు. హిందూ ద్రోహుల్లారా ఖబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం భైరి నరేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన అతడిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మాన్ని కించపరచడం, హిందూ దేవతలను దూషించడం కొందరూ హిందూ వ్యతిరేకులకు ఫ్యాషన్‌గా మారిందని, అటువంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, అమర్నాథ్, శివ, మహేష్, శ్రీనివాస్, సత్యం, మహేష్, తారక్, ప్రమోద్, వినీత్, వెంకటేష్ అనీల్‌రెడ్డి, ప్రశాంత్, రాహుల్, రాజు, రోహిత్, అజయ్, రవీందర్‌రెడ్డి, వినోద్, ప్రణీత్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్‌నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## నోట్‌బుక్స్ పెన్నుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజవర్గ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు జన్మదినం సందర్భంగా మండలంలోని చిన్నమెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు చిన్నమెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు నోట్‌బుక్స్ పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజగంగారాం, మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ రహీం, సల్మాన్‌ఖాన్, రాసమల్ల రాజనర్సయ్య, నర్సయ్య, దేవయ్య, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాని పరామర్శ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు నల్ల సంజీవ్‌రెడ్డి తల్లి నల్ల రాజవ్వ మృతి చెందగా వారి కుటుంబ సుభ్యుల బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ పరామర్శించారు. అయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు పంచిరి విజయ్‌కుమార్, బిజెవైఎం మండలాధ్యక్షుడు రాజు, పట్టణ మాజీ అధ్యక్షుడు తిరుమల వాసు, ఉపసర్పంచ్ రాజా మురళి, నక్కి మల్లారెడ్డి, మార్గం అంజన్న, ఇప్ప లింగారెడ్డి రాజేంధర్, శేఖర్, అశన్న కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



యువజన కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, కేవలం డబ్బులు ఇచ్చేవారికే ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని డిసెంబర్ 31న 'చలో ప్రగతిభవన్' ముట్టడికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపుతో ఇల్లందకుంట మండల పోలీసులు ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గడ్డి శ్రీనివాస్, కనుమల్ల సంపత్, భోగం సాయిరాం, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశీ, పెద్ది శివ, గుండారపు సాయికుమార్, భోగం శ్యామ్, రేనుకుంట్ల అనిల్, మధు, హరీష్, బుర్ర శరత్‌లను ముందస్తు అరెస్ట్ చేసి ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.




# అయ్యప్ప స్వామి భక్తుల ధర్నా

## అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భానాస అధ్యక్షుడు బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్,అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో శనివారం చిల్వకోడూర్ గ్రామం నుండి గొల్లపల్లి వరకు అయ్యప్ప నామస్మరణతో బైక్ ర్యాలీ నిర్వహించి,గొల్లపల్లి-ధర్మారం రోడ్డు ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించి భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న తేదినా ఒక సభలో బైరి నరేష్ హిందూ దేవుళ్లను,అయ్యప్ప స్వామిని కించపరిచే విధంగా మాట్లాడారని,హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని,తెలంగాణ బందుకు పిలుపునిస్తామని,బైరి నరేష్‌పై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్ర చేసి గొల్లపల్లి ఎస్సై దత్తాద్రికి పిర్యాదు చేశారు.ఈ ధర్నాలో విశ్వహిందూ పరిషత్ విభాగం,మండలంలోని చిల్వాకోడూర్,గొల్లపల్లి,లక్ష్మీపూర్,గుంజపడుగు,దమ్మన్నపేట,అబ్బాపూర్,అయ్యప్ప స్వామి భక్తులు,హిందూ బంధువులు,తదితరులు ఉన్నారు.

# మానవతా దృక్పథం చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి చెందిన విద్యార్థులు పలు రకాల మానవ సేవా కార్యక్రమాలు చేపట్టారు.7వ తరగతికి చెందిన విద్యార్థులు శనివారం టిఆర్‌నగర్‌లో గల వాల్మీకి వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.అక్కడ విద్యార్థులు వృద్ధులను పరామర్శించి,వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి కావాలసిన ఆహార పదార్థాలు,వస్త్రాలు అందజేశారు. ప్రక్కన ఉన్న నిరాశ్రయులకు,బస్టాండ్ల వద్ద గల అనాథలకు వండిన ఆహార పదార్థాలను అందజేశారు. మానవసేవయే మాధవసేవా అనే సూక్తిని విద్యార్థి దశలోనే నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని,ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని, పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు.విద్యార్థులకు సహకరించి, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సచిన్,డిన్ వంశీకృష్ణ,సిబ్యాచ్ ఇంచార్జీ గంగాధర్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుస్తాపూర్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా జరిగాయి. 2022సం.కి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సం.కు స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఆట పాటలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కాగా విద్యార్థులు నృత్యాలు చేసి ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నునావత్ రాజు, ఉపాధ్యాయులు శృతి, గణేష్, సునీత, లహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

## తల్లిదండ్రులకు క్రీడల పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నూతన సంవత్సరం అనగానే ఇక జోష్ అని,సంతోషాన్ని రెట్టింపు చేసేదని,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.నరేంధర్ రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో, కళాశాలలో అట్టహాసంగా నిర్వహించన టువంటి ముందస్తు నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బి.నరేంధర్ రెడ్డి హాజరై మాట్లాడారు.విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చాలా అవగాహన కల్పించాలని,వారి పట్ల ఆసక్తి కలిగించే విధంగా ప్రోత్సాహకం అందించాలని,తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని తెలుపుతూ ముందస్తు నూతన సంవత్సర వేడుకులను సంప్రదాయ బద్దంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞాన సర్వసతి దేవి చిత్రపటానికి



పూల దండ వేసి విద్యార్థుల ఆనంద ప్రాంగణంలో వారు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన నూతన సంవత్సర వేడుకలను కేక్ కటింగ్ చేశారు.విశేషంగా 2022 సంవత్స రంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు అన్ని విభా గాలను అత్యుత్తమ ఫలితాలు సాధించి కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా వివిధ ప్రణా ళికలను రూపొందించి ప్రణాళిక బద్దంగా విద్యార్థులలో దాగి ఉన్నటు వంటి సృజనాత్మకతను వెలికి తీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు కృషి చేశారని, వారికి కావలసిన వనరు లను కల్పించి అద్భుతాలు సృష్టించారని తెలిపారు.నేడు ప్రత్యేకంగా విద్యార్థుల తల్లి దండ్రులకు వివిధ సాంప్రదాయ క్రీడలకు చాలా ఉత్సా హంగా నిర్వహించడం జరిగిందన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల ప్రదర్శించి జననీ జననీ ఛలో ఛలో వచ్చిందమ్మా నూతన సంవత్సరం నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు ప్రదర్శించిన జబర్దస్త్ కామేడి నవ్వుల కార్యక్రమం ఎంతో హుషారు నింపింది.ఈ కార్యక్రమంలో పాఠశాలల,కళాశాలల ప్రిన్సిపల్స్,అద్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రుల ు పాల్గొన్నారు.

# దేవుడు,మతం విశ్వాసానికి సంబంధించింది

## అనుచిత వ్యాఖలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దేవుడిపై వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప స్వామి దీక్షపరులు చేసిన ధర్నాకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మద్ధతు తెలిపారు.దేవుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి,కఠినంగా శిక్షించాలని కోరుతూ,అయ్యప్ప దీక్షపరులు చేపట్టిన ధర్నాకు పట్టబధ్రుల ఎమ్మెలీ తాటిపర్తి జీవన్ రెడ్డి మద్దతు పలికారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేవుడు,మతం అనేది విశ్వాసానికి సంబంధించిన అంశమని,అయ్యప్ప జ్యోతి దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టమని,స్వామివారి దీక్ష చేపట్టడంలో ఉన్న తృప్తి వెలకట్టలేదని,ఇతర మతస్తుల మనోభావాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను ఉపేక్షించవద్దన్నారు.ఇతర మతస్తులు గాయపడేలా వారి మనోభావాలు కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేయడానికి సాహసం చేయకుండా కఠినంగా శిక్షించాలి.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు

## తెలిపిన సహకార సంఘ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ వర్తింపజేస్తూ జివో 44 జారీ ద్వారా రెగ్యూలర్ చేయగా శనివారం జగిత్యాల నియోజకవర్గ సహకార సంఘం ఉద్యోగులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్‌రావు,మాజీ ఎంపిటిసి రవీంధర్‌రావు,తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ గాజంగి వేణు,జగిత్యాల జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ అయ్యోరి తిరుపతి ఉపాధ్యాక్షులు శ్రీవావిలాల పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు,శ్రీమనోజ్‌కుమార్,భూమేష్,జాజాల శేఖర్, బాస్కరాచారి, గంగాధర్,రాజేంధర్,శివ,వరుణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకల కోసం ఏర్పాట్లు

## విద్యుత్ దీపాలతో అలంకరించిన దేవాలయ సముదాయం

ధర్మపురి,ప్రభాతవార్త :





ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ఈనెల 2న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి వేడుకల కోసం దేవాలయంలో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు.భక్తులు అధిక సంఖ్యలో వస్తారని భావించి భక్తుల సౌకర్యం కోసం ఏర్పాట్లను పూర్తి చేశారు.

**కార్యక్రమాల వివరాలు.....**

ముక్కోటి ఏకాదశి సోమవారం రోజు ప్రాత:కాలం 2.30 గంటలకు శ్రీ ఉగ్ర,యోగ లక్ష్మినరసింహ స్వామి వారితో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మూల విరాట్‌లను మహా క్షీరాభిషేకం నిర్వహిస్తారు.రాతకాలం 4.00 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద పుష్పవేదికపై అసీనులైన స్వామి వార్లకు ప్రత్యేక పూజలు,సహస్రనామార్చన,సప్త హారతులు తదితర పూజలు నిర్వహిస్తారు.ప్రాత:కాలం 5.00 గంటలకు శ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి,శ్రీ సద్గురు విశ్వయోగి,విశ్వంజీలచే వైకుంఠ ద్వార దర్శన పూజ నిర్వహించి,వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు.వైకుంఠ ద్వారం నుండి భక్తుల దర్శన అనంతరం ఉత్సవమూర్తుల ఊరేగింపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.అలాగే రాత్రి వేళలో శేషప్పకలా వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,పెద్దపెల్లి ఎంపి వెంకటేష్ లతో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని దేవస్థానం ఈవో శ్రీనివాస్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్నలు తెలిపారు.

# ఖాదీ గ్రామోద్యోగ్ మాజీ చైర్మెన్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ భవనంలో మాజీ చైర్మెన్ కెవి.రాజేశ్వర్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ప్రస్తుత చైర్మెన్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖాదీ గ్రామోద్యోగ్ బోర్డు సభ్యులు, జిఎం, సిబ్బంది పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# చౌలమద్ది గ్రామ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యేకి చిత్తశుద్ది ఉంటే వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**
**-లేని యెడల ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేపడుతాం**
**-టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని చౌలమద్ది గ్రామ బ్రిడ్జిని పూర్తి చేయాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావుతో కలిసి చౌలమద్ది గ్రామస్తులు బ్రిడ్జి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా బ్రిడ్జిని మంజూరు చేస్తే ఇప్పటి వరకు పూర్తి కాలేదని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన మన రాష్ట్రం అభివృద్ది పథంలో ఉందడం లేదని చౌలమద్ది బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేదన్నారు. రైతులు బ్రిడ్జి దాటి వెళ్ళాలి అంటే ప్రతి ఏడాది రూ.2లక్షల రూపాయలు ఖర్చు పెంటుకుంటున్నారాని తెలిపారు. రైతులు ఎంత ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కళ్ళకు కనబడటం లేదని ఎమ్మెల్యేకు చిత్తశుద్ది ఉంటే వెంటనే చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజు, గ్రామస్తులు చిన్న రాజన్న, గడ్డం రాజేందర్, లింగపురం పెద్ద గంగారెడ్డి, రాజశేఖర్, పడిగెల రమేష్, చిలివేరి లక్ష్మినారాయణ, ముదం నర్సిరాజం, అందె మారుతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయానికి ఎలక్ట్రికల్ మేళా తాళాల అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రేగుంట గ్రామంలోని మల్లన్న దేవాలయానికి రూ.15వేల విలువైన ఎల క్ట్రికల్ మేళా తాళాల డమరుకాలను గ్రామానికి చెందిన బైర్నేని ప్రదీప్‌రావు, ప్రదీప్‌రావులు శనివారం కానుకగా అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుదేళ్ళ నర్సయ్య, జాగృతియూత్ జిల్లా అధ్యక్షుడు గణవేనిమల్లేషయాదవ్, మండల మల్లారెడ్డి, నాయకులు బండారి రమేష్, దండికే శంకర్, కలుసాని రాజన్న, సుధాకర్, తిరుపతిరెడ్డి, రామగౌడ్, రమేష్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

**6 లక్షల నగదు,300 ప్రామిసరీ నోట్స్,చెక్కులు స్వాధీనం**
**జగిత్యాల డిఎస్పీ రత్నాపురం ప్రకాష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని,జగిత్యాల డిఎస్పీ ఆర్.ప్రకాష్ అన్నారు.జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో అనుమతులు లేకుండా అధిక వడ్డీ వసూలు చేస్తున్న 9 మంది ఇండ్లపై దాడులు నిర్వహించి వారి వద్ద నుండి 6 లక్షల 7 వేల ఒక వంద నగదు,300 ప్రామిసరీ నోట్స్,చెక్కులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఫైనాన్స్,చిట్టీల వ్యాపారం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని,ప్రజలు తమ అవసరానికి ప్రభుత్వ,ప్రయివేటు బ్యాంకుల నుండి రుణాలను పొందాలని,ఎలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని సంప్రదించి ఇబ్బందుల పాలు కావద్దన్నారు.ఎవరైనా అధికారి డబ్బులు ఇచ్చి వడ్డీలు తీసుకుంటూ ఇబ్బందులకు చేస్తే అట్టి వారి సమాచారం మాకు ఇవ్వాలని ప్రభుత్వ నిబంధన ప్రకారం అట్టి వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రూరల్ సిఐ కృష్ణకుమార్,ఎస్ఐలు రహీం,రమేష్,సంజీవ్,రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి వాళ్ల రైటింగ్ చెరిపేసిన దుండగులను గుర్తించి శిక్షించాలి

**బిజెపి సీనియర్ నేత ప్రదీప్**

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రచారం కోసం గోడలపై వ్రాసిన వాల్ రైటింగ్ పై బురద జల్లి చెరిపేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని బిజెపి సీనియర్ నేత ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ బిజెపికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వాల్ రైటింగ్‌పై బురద జల్లడం పిరికి పంద చర్య అన్నారు.శనివారం జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బురద చల్లిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేశారు. వీరి వెంట గుడిపాటి సంతోష్ రెడ్డి,కొల్లూరి స్వామి,మెరుగు కనకయ్యలు ఉన్నారు.

## అయ్యప్ప స్వామిపై అనుచిత వాక్యలు చేసిన నరేష్‌పై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



అయ్యప్ప స్వామిపై అనుచిత వాక్యలు చేసిన బైరి నరేష్‌ని వెంటనే అరెస్ట్ చేసి పిడి యాక్ట్ నమోదు చేయాలని మండల భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు,మల్లాపూర్ మండల అయ్యప్పదీక్ష పరులు ఎస్సై నవీన్‌కుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన నరేష్‌ను కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, సంగెం శ్రీరాంపూర్ సర్పంచ్ దిలీప్, ఆర్‌ఎస్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్, అయ్యప్ప స్వాములు బట్టు రవి, జీవన్, రుద్ర రాంప్రసాద్, దశరథం, హరీష్, రాంచందర్, విహెచ్‌పి మండలాధ్యక్షుడు కైరా నగేష్, ఉపాధ్యక్షుడు చిలివేరి నవీన్, భజరంగ్‌దళ్ నాయకులు బండి జైపాల్, రాకేష్, ఉదయ్, కుంట రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయడంలో వారికి వారే సాటి ఆ దంపతులు

ఎలిగేడు,ప్రభాతవార్త



సమాజంలో నిలువెత్తు స్వార్థపరులు దురాశపరులు సాటి మనిషికి సహాయం చేయడానికి ముందుకు రాని రోజుల్లో తాము సంపాదించిన దాంట్లో కొంత నిరుపేదలకు నిరాశ్రయులకు అండగా నిలుస్తున్న సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణలు ఎలిగేడు గ్రామానికి చెందిన వెంగల్‌దాస్ విజయ డాటర్ ఆఫ్ సత్యనారాయణ దివ్యాంగురాలు రెండు కాళ్లు పనిచేయక ఇబ్బంది పడుతుందని సుల్తానాబాద్ యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ ద్వారా సమాచారం తెలుసుకొని శనివారం ఎలిగేడు లోని విజయ గృహానికి వెళ్లి వీల్ చైర్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బూర్ల సింధుజ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సంకల్పం ఉన్న అల్లం భాగ్యలక్ష్మీ సత్యనారాయణ సేవలు వెలకట్టలేని అన్నారు. వీల్ చైర్‌తో పాటు వేయిరూపాయల ఆర్థిక సహాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజకుమార్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,సభ్యులు దేవిశెట్టి రమేష్,శ్రీధర్,రాజేందర్లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిటి రోడ్లపై కెజివీల్స్ తిరగకుండా చర్యలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గ్రామాల్లో బిటి రోడ్లపై కెజివిల్స్ ట్రాక్టర్లు తిరగకుండా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ వినోద్‌కుమార్ సూచించారు.



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో రోడ్లపై కెజివిల్ ట్రాక్టర్లు తిరగకుండా నిరోధించకుండా ఆర్డీఓ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ట్రాక్టర్ యాజమానుల సంఘం, ట్రాక్టర్ యాజమానుల సంఘం ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెజివిల్స్ ద్వారా రోడ్లు అధ్వాన్నంగా తయారు అవుతున్నాయని, బిటి రోడ్లపై కెజివీల్స్ నడిపితే రూ.20వేల జరిమానాతో పాటు కేసు నమోదు చేయవలసిందిగా ఎస్సైకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిటిఓ భీమేష్‌రెడి , ఎస్సై మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఆయా గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచాలని ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానిక ఎంపీడీవో రామ్మోహన్ చారికి సర్పాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. శనివారం గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ పరిసరాలలో పిచ్చి మొక్కలు ఉండడంతో ఆలయాల వద్ద వేడుకల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఎంపీడీవో కు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో ఆలయాల పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో రామ్మోహన్ వారి ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావును పిలిపించి పిచ్చి మొక్కలు తొలగించడానికి ప్రణాళికలు సిద్దం చేయాలని, కావాలసిన గ్రామపంచాయతీల తీర్మానాలను సేకరించి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు జక్కె విష్ణుగౌడ్,మేడి తిరుపతిగౌడ్,మేడి అశోక్‌గౌడ్, గాదర్ల వెంకటేష్‌గౌడ్ తదితరులున్నారు.

## బైరి నరేష్‌పై కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

కమాన్‌పూర్, ప్రభాతవార్త:

అంబేద్కర్ పేరుతో సభలు ఏర్పాటు చేస్తూ కేవలం హిందూ సమాజాన్ని అవహేళన చేస్తూ, హిందు దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పిడి యాక్ట్ నమోదు చేయాలని కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అయ్యప్ప మాలధారులు, హిందూ సంఘాల ప్రతినిధులు శనివారం ఫిర్యాదు చేశారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం

**-ఎమ్మెల్యే రసమయి చేయిన అభివృద్ధి శూన్యం**

**-జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

2023ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులుగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని గంగిపల్లి, ఖదర్గూడెం, చెంజర్ల, నిజాయితీగూడెం, శ్రీనవాస్నగర్ గ్రామాలలో గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను నియ మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులి ఆంజనేయులుగౌడ్ పాల్గొని మాట్లా డుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభివృద్ధిని గాలికి వదిలేసి స్వంత ప్రయోజనాలకై ఆరాట పడుతున్నాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్



ప్రభుత్వం, ప్రతినిధులు ప్రజలకి ఇచ్చిన హామీలని గాలికి వదిలేసి స్వంత ఆస్తుల పెంపునకు ఆరాటపడు తున్నారని ఆరోపించారు. నియోజక వర్గంలో రోడ్ల పరిస్థితి పూర్తిగా అద్వాన్నంగా మారిన స్థానిక ఎమ్మెల్యేకు కళ్లకు కనిపించడం లేదాఅని ధ్వజమెత్తారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రస్తుతం ప్రణాళిక సంఘ వైస్ చైర్మన్ గా ఉన్నప్పటికీ నిధుల విడుదలలో జాప్యం ఎందుకో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. స్వంత పార్టీ నేతలే బహిరంగంగా విమర్శి స్తుంటే తేరాస నేతలు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్య కర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్నం రాజ మల్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్గౌడ్, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బీసీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సాయిరి దేవన్న, గంగిపల్లి ఎంపీటీసీ చలిగంటి సంపత్, కిసాన్ సెల్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున్, కొమురయ్య, చిరంజీవి, రామకృష్ణ, చిన్నరవి, రవి సురేష్, మహేష్, శ్రీను, ములకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. 2022వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 సంవత్సరానికిస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులు కేక్కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు రవికిరణ్రెడ్డి, రాజేందర్రెడ్డి, శ్రావణ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మానకొండూర్,ప్రభాతవార్త :*



మానకొండూర్ మండల కేంద్రంలో బాలుర ప్రభుత్వ హైస్కూల్లో పీఆర్టీయూటీఎస్ 2023 సంవత్సరం నూతన క్యాలెండర్ ను పీఆర్టీయు మండల అధ్యక్షుడు వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అసోసియేట్ డి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు సాధ్యమైనంత తొందరగా ప్రభుత్వం చేపట్టాలన్నారు. అధ్యక్షులు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్రావు, రాష్ట్ర నాయకులు ఎస్ వెంకటరామిరెడ్డి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బండెల్లి పోతుందే చెల్లెలా సాంగ్ సక్సెస్ మీట్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



కైరి మ్యూజిక్ యూట్యూబ్ చానల్ ద్వారా బండెల్లిపోతుందే చెల్లెలా సాంగ్ ఇటీవల విడుదలై అతి తక్కువ సమయంలో ప్రజాదరణ పొందడంతో మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో యూనిట్ సభ్యులు సక్సెస్ మీట్ శనివారం నిర్వహించారు. మంత్ర సనిమా నిర్మాత, కరీంనగర్ 16వ డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా కళాకారులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల అనిల్ కుమార్గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరై గాయకుడు, నటుడు కైరి తిరుపతిగౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ పీఏ కైరి తిరుపతిగౌడ్ తన గానంతో పాటు గొప్పగా నటించి ప్రజలను ఎంతగానో ఆకట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ముందు కైరి మ్యూజిక్ ద్వారా మరెన్నో అద్భుతమైన వీడియోలు రావాలని ఇందుకోసం తిరుపతి గౌడ్ తీసే ప్రతి పాటకు నిర్మాతలుగా వ్యవహరిస్తామని బోనాల శ్రీకాంత్, యాగండ్ల అనిల్ కుమార్గౌడ్ స్పష్టం చేశారు. కైరి మ్యూజిక్ ను ప్రజలు మరింత ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం జగత్పాల్, తారక్ సత్యనారాయణ, బాల నటులు శశాంక్, శ్రీనిధి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి

*మానకొండూర్,ప్రభాతవార్త :*



మండలంలోని కల్లేడు గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మాతంగి లింగయ్య తండ్రి పోచయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్, మాజీ ఎంపీపీ మాతంగి లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు కొండ్ర సంపత్, కనకం సాగర్, అంజయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### అడవి పందుల దాడిలో
## మొక్క జొన్న పంట నష్టం

*మెట్పల్లి - ప్రభాతవార్త :*



పంటలు పండితేనే తమ బతుకులు బాగు పడుతామని ఆశతో ఎన్నో కష్టానష్టాలను ఎదుర్కొని పంటలు పండించుకునే రైతులు పంట చేతికి వచ్చే సమయంలో ఆగం అవుతుంది. అడవిలో పందులకు, జంతువులకు ఆహార కొరత ఏర్పడితే ఏమవుతుంది? అవి దగ్గరలోని మొక్కజొన్న పంటపై దాడి చేస్తున్నాయి. మండలంలోని కొత్త దాంరాజ్పల్లి గ్రామంలో జవిడి శంకర్ అనే రైతు రెండకరాల మొక్కజొన్న సాగు చేశారు. మొక్కజొన్న తోటలో రాత్రి అడవి పందులు పంటను తీవ్రంగా నష్టం చేశాయి. రైతులకు ఎంతో పెట్టుబడి పెడితే కానీ పంట చేతికచ్చే పరిస్థితులు లేవు. ఇలా అడవి పందులతో కోతులతో పంటగా తీవ్రంగా వాటిల్లిందని రైతు పేర్కొన్నారు. రైతులకు గత ఐదు ఆరు సంవత్సరాల నుండి అడవి పందులు, కోతులు పంటను తీవ్రంగా నష్టం చేస్తున్నాయి. అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్దం

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో శనివారం అగ్ని ప్రమాదం వల్ల ఓ ఇల్లు దగ్దం అయ్యింది.అంబారిపేట గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన రౌరుపుల లక్ష్మణ్కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ ద్వారా కాలిపోవడంతో కట్టు బట్టలతో ఆ కుటుంబం రోడ్డుపైకి వచ్చింది.ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు.కాగా గ్రామ పంచాయతీ తరపున సహాయం చేస్తామని,ప్రభుత్వం తరపున కూడా సహాయం చేస్తామని స్థానిక సర్పంచ్ గంగాధర్ గౌడ్ హామీ ఇచ్చారు.

# ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు నిలపాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణిప్ర వీణ్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ఎస్కెఎల్ఎన్ఆర్ బిఈడి కళాశాల వారి ఆధ్వర్యంలో గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.చైర్పర్సన్ మాట్లాడుతూ మీ ముందు చాలా ఆప్షన్స్ ఉన్నాయని,జాతరల కొలువులకు నోటిఫికేషన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని,కష్టపడి కాదు,ఇష్టపడి చదవండని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మీ విద్య పూర్తయ్యే సమయానికి,మీ ముందు



నోటిఫికేషన్లు వస్తున్నాయని,మీరు చదువు మీద కాన్సంట్రేషన్ పెట్టాలని,కొద్ది రోజులు ఫోన్లు పక్కన పెట్టాలని,యువత తల్చుకుంటే కాని దంటూ ఏమి లేదన్నారు.ముందు భయాన్ని మర్చి పోండి, నాతో అయితుందా,నాకు వస్తుందా,అనే అనుమానం తీసేయండన్నారు. మనసు పెట్టి చదవాలని,మేము చదువు కునే సమయంలో నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే వాళ్లమన్నారు.కానీ మీకు ఆ ఎదురు చూసే అవకాశం లేదని,మీ తల్లిదండ్రులు కన్న కలలు సాకారం చేయాలని విద్యార్థుల నుద్దేశించి మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంవి నరసింహా రెడ్డి, కళాశాల చైర్మన్ కె.వేణు గోపాల్, కరెస్పాండెంట్ హర ఓం ప్రసాద్, ప్రన్సిపల్, అధ్యాపకులు తిరుపతి, రాజేంద్ర ప్రసాద్, రవీంధర్, లక్ష్మి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు నూతన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని జీసస్‌మెరిసిఫుల్ హోమ్ చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సరపు వేడుకల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని 2022 సంవత్సరంలోనే టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా మారిందని పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ దేశంలో ప్రధాన పాత్ర పోషించి కీలకపాటిగా అవతరించబోతుందని ఆయన పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్యవినయ్‌కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ ముద్దం మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బైరగోని ఆనంద్, భూపాల పట్నం గ్రామశాఖ అద్యక్షులు పాకాల నారాయణ, గుమ్లా పూర్ గ్రామశాఖ అద్యక్షులు రగోతం రెడ్డిం, రాజనర్సు ఎస్సీ సెల్ మండల అద్యక్షులు ఉత్తం కుమార్, టిఆర్ఎస్వ నరేష్, మాచర్ల జయంత్, పెద్దెల్లి అనిల్, బండారి యుగేందర్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, భక్తు సాగర్, మల్లన్నపల్లి అంజి వేణు, మడిపల్లి బాబు ,కొత్తూరి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రభాగాన రామగుండంను నిలుపుతా..

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**-అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అభివృద్ధిలో రామగుండంను అగ్రభాగాన నిలుపుతానని ఎమ్మెలే ్య కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధి 12, 13వ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్ర మాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో మంత్రి కెటిఆర్ సహకారంతో పట్టణ ప్రగతి నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు, ఇంకా ఇతర నిధులతో రామగుండం కార్పొ రేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రామగుండం



పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. గల పాలకుల నిర్లక్ష్యంతోనే ప్రజలు అసౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత దూషణలతో ఒరిగేది ఏమీ లేదని, అవసరమైతే అభివృద్ధిపై స్పందించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు బొడ్డు రజిత రవీందర్, అడ్డాల గట్టయ్య, నాయకులు బొడ్డు రవీందర్, రాకం వేణు, అడ్డాల రామస్వామి, బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

**ఎల్‌ఓసిలను అందజేసిన ఎమ్మెల్యే...**

అనారోగ్యంతో బాధ పడుతున్న అడిచెర్ల శంకర్‌కు 2.50లక్షలు, తాండ్ర రమేష్‌కు 2.50లక్షలు, తోకల నర్సమ్మకు 2లక్షలు, సందుపట్ల సురేష్‌కు లక్ష రూపాయల ఎల్‌ఓసి మంజూరు కాగా ఎమ్మెల్యే చందర్ శనివారం అందజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ తదితరులున్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు

**- సంస్థ భవిష్యత్ కోసం నిర్విరామంగా ఉద్యమిద్దాం**

**- ఎంఎంటిఆర్ 15 యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలి**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రాణాలను ఫణంగా పెట్టి భూగర్భంలోకి దిగి దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా చేసే విధంగా సంస్థ నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు కుట్రలు పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఎమ్మెల్యే చందర్ చేపట్టిన బాయి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండంలో జరిగిన బహిరంగ



సభ సందర్భంగా ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ వచ్చి అబద్ధాలు ఆడుతూ సింగరేణిని ప్రైవేటీకరణ చేయమని చెప్పి నెల రోజులు గడవక ముందే సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలానికి పెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో దేశ రాజకీయాల్లో ఆయన రాణిస్తారనే భయంతోనే మోడీ సర్కారు తెలంగాణపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తుందని అన్నారు. గనుల వేలం ఆపేదాకా మా పోరాటం ఆగదని ఆయన కేంద్రాన్ని హెచ్చరించారు. సింగరేణి భవిష్యత్ కోసం నిర్విరామంగా ఉద్యమి ద్దామని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. వెంటనే ఎంఎంటి ఆర్ఎస్ 15 యాక్ట్‌ను రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుఆర్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయ రెడ్డి, టిబిజికెఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, బదావత్ శంకర్ నాయక్, కొత్త సత్యనారాయణ రెడ్డి, దేవ వెంకటేశం, అక్రమ్, దశరథం, బాణాకర్, ఐ.సత్యం, కర్క శ్రీనివాస్, సిరంగి శ్రీనివాస్, బాలయ్య, కొంగర రవీందర్, ఆవునూరి రాజేశం, బేతి చంద్రయ్య, జాడి వెంకటి, అంజయ్య, సుధాకర్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా...

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్వాములు ఆందోళన**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 31, ప్రభాతవార్త :



అయ్యప్ప స్వామితో పాటు హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప స్వాములు ఆందోళన నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్, గురుస్వామి రాచ విద్యాసాగర్ ఆద్వర్యంలో ఆలయం నుంచి పెద్ద ఎత్తున బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగించి ఆందోళన చేశారు. అయ్యప్ప స్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ హిందు దర్మంపైన కూడ ఇష్టమొచ్చినట్లు బూతులు తిట్టిన రమేష్‌ను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్కడ నుంచి సిరిసిల్ల పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పట్టణ సిఐ అనిల్ కుమార్‌కు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి విద్యాసాగర్, స్వాములు గడ్డం భగవాన్, కల్లూరి రాజు, దుబ్బ విశ్వనాథం, అన్నల్‌దాస్ అనిల్ కుమార్, ఎర్రం శంకర్, బుడియె ప్రకాష్, మ్యాన ప్రసాద్, కల్లూరి మదు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, రామగుండం



ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను జిఎం కల్వల నారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్క, శాలువా అందించి సన్మానించారు. కలెక్టర్‌కు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి రామగుండం రీజియన్‌కు అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు చెప్పారు. అంతేగాకుండా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మినారాయణను కూడా కలిసి బొకే అందజేసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను జిఎం కల్వల నారాయణ కలిసి శాలువా కప్పి, స్వీట్లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఈటల తనయుడి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తనయుడు ఈటల నితన్ బాబు జన్మదినం సందర్భంగా హుజురాబాద్ క్యాంపు కార్యాలయంలో బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌడం రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడ గౌడం రెడ్డి, ఎనుగంటి శ్రీనివాస్ యాదవ్, పెద్ది మల్లారెడ్డి, అబ్దుల్, అఖిల్, పొన్నాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు

# నూతన సంవత్సర వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

నూతన సంవత్సరం అనగానే ఒక జోష్ అని సంతోషాన్ని రెట్టింపు చేసేదని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలల్లో, కళాశాలల్లో వేడుకగా నిర్వహించిన ముందస్తూ



నూతన సంవత్సరవేడుకలకు ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చాలా అవగాహాన కల్పించాలని వాటిపట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని తెలుపుతూ ముందస్తు నూతన సంవత్సర వేడుకలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. మన దేశ చరిత్ర విబిన్న కళలకు విశిష్టమైందని గుర్తు చేస్తూ మనదేశంలో ఉన్నటు వంటి కళలు సాంప్రదాయలు ఏ దేశంలో అవలంబించరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి అర్వింద్ రోళ్లవాగు సందర్శన హాస్యాస్పదం

### రోళ్లవాగుకు ఒక్క రూపాయి ఇవ్వని ఘనత బిజెపిదే... జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



సారంగాపూర్,ప్రభాతవార్త : నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ రోళ్లవాగును సందర్శించడం హాస్యాస్పదంగా ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.సారంగాపూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో 12790 చెరువులు,జగిత్యాల నియోజకవర్గంలో 172 చెరువు లను, 48 కోట్ల నిధులతో, మత్తడి, తూంకట్టలు బాగు చేసుకున్నామని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల చింతకుంట సుందరీకరణ కోసం 3 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు.పోతారం గ్రామ రైతుల భూముల కోసం 16 కోట్లను కేటాయించామని,రోళ్లవాగు 3 వేల మీటర్ల కట్టకు గానూ 100 మీటర్ల కట్ట మాత్రమే మిగిలి ఉందన్నారు.అధిక వర్షాల వల్ల పాత కట్ట తెగి ప్రస్తుత కట్ట కొంత దెబ్బ తినడం బాదాకరమన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ముఖ్య మంత్రి కెసిఆర్‌ని కాళేశ్వరం,రోళ్లవాగు,విమర్శించడం హాస్యాస్పదం అని అన్నారు.రోళ్లవాగు ప్రాజెక్టులో కేంద్రం వాట ఒక్క రూపాయి కూడా లేదన్నారు.నీతి ఆయోగ్ 4500 కోట్లు మిషన్ కాకతీయ చెరువుల మరమ్మత్తు,20 వేల కోట్లు తాగునీటి ప్రాజెక్టు మిషన్ భగీరథ కోసం ఇవ్వాలని చెప్పినా కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అరవింద్ ఎంపిగా గెలిచి మూడున్నర ఏండ్లు గడుస్తున్న ప్రాజెక్టుకి ఒక్క రూపాయి మంజూరు తీసుకు రాలేదన్నారు. డిజీల్,పెట్రోల్,గ్యాస్, యూరియా,ధరలు పెంచి రైతు పెట్టుబడి పెంచింది బిజెపి సర్కార్ అని అన్నారు.రాష్ట్రానికి రావాల్సిన వాటాలో సైతం కేంద్రం తెలంగాణ రాష్ట్రముపై మొండి వైఖరి అవళంబి స్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేంధర్‌రెడ్డి,జడ్పిటిసి మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేంధర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని గాజులపేట మసీదులో భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం పరిశీలించారు. అలాగే బిడీ కాలనీలోని మైనార్టీ షాధీఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారు. బిఆర్‌ఎస్(టిఆర్‌ఎస్) పాలనలో పట్టణాలు, గ్రామాలు అన్ని అభివృద్ధి పథంలో నడుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్‌లు కిషోర్, మన్నెఖాన్, యామ రాజయ్య, మైనార్టీ టిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎండి జావిద్, ఎఎంసి వైస్ చైర్మెన్ పూదరి సుధాకర్‌గౌడ్, ఎఎంసి డైరెక్టర్ హలీం, నాయకులు ఎస్‌కె.నవాబ్, అత్తర్, జానీ, ఎఎంసి మాజీ డైరెక్టర్ షేక్ మహ్మద్, మాజీ సర్దార్ వకీల్, మసీదు ప్రెసిడెంట్ వకీల్, కమిటిసభ్యులు జావిద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వత్సర వేడుకలను ఇంటి వద్దే ప్రశాంతంగా జరుపుకోవాలి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త : నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలని, ఇంట్లోనే వేడుకలు ప్రశాంతంగా పిల్లలు జరుపుకునేలా చూడాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలు, యువకులు మిత్రులతో బయట వేడుకలు నిర్వహించుకుంటే వారు ఇంటికి చేరుకునే వారకు వారిపై తల్లిదండ్రులు పెట్టాలని కోరారు. పోలీసులు బయట వాహనాలపై వేగంగా వెళ్ళే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## మిస్టరీగా మారిన ఒకే కుటుంబం వరుస మరణాలు

### నెలరోజుల వ్యవధిలో కుమారుడు,కూతురు,బార్య మృతి గుర్తు తెలియని గుళికలు తిని శ్రీకాంత్ మృతి కనుమరుగయిపోయిన కుటుంబం

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర గ్రామంలో ఓ కుటుంబ మరణం అంతుచిక్కని రహస్యంగా మిగిలిపోయింది. గత నవంబర్ నెల నుండి గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుటుంబంలో ఒక్కోరుగా మరణం సంబవించడం అంతుచిక్కకుండా పోయింది. మొదట కుమారుడు అద్వైత్ 20 నెలల బాలుడు నవంబర్ 16న వాంతులు విరేచనాలతో మరణించడం,తదుపరి నవంబర్ 29న కూతురు అమూల్య కూడా ఒకే రకమైన లక్షణాలతో మరణించడం ప్రజల్లో చర్చనీయాశంగా మారిపోయింది. అంతుచిక్కని వ్యాధి సోకిందని బావించారు. దీనిని సవాలుగా తీసుకొని పోలీలుసులు,అటు వైద్యశాఖ విచారణ చేపట్టారు.కొడుకు కూతురు ఇద్దరి మరణం సంబవించిన కొద్దిరోజులకు పిల్లల మరణం కారణమైనా లక్షణాలతోనే డిశంబర్ 18 వతేదీనా శ్రీకాంత్ బార్య మమత మృతి చెందింది. వీరి మరణం మిస్టరీగా మారి మృతుల రక్తనమూనాలు పరిశీలనకు పంపారు. బార్య పిల్లలు ఒక్కొకరిగా అంతుపట లేకుండా మరణించండం పలు కథనాలకు తావిస్తుంది. ఒకే కుటుంబంలో మరణాలు గ్రామ ప్రజలను బయాబ్రాంతులకు గురి చేస్తుంది. మరణాలు సవాలుగా తీసుకొని మిస్టరీనీ చేధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**వేధింపులతో శ్రీకాంత్ ఆత్మహత్య**

శ్రీకాంత్ శుక్రవారం రాత్రి గుర్తు తెలియని మాత్రలు తిని మృతి చెందినట్లు గంగాధర ఎస్సై తెలిపారు.కుమారుడు,కూతురు,బార్య మరణించి నప్పటి నుండి మృతుడు శ్రీకాంత్‌ను పెళ్ళి లాంచనాలు ఇవ్వాలని వేధించినట్లు తెలిపారు.వేధింపులు భరించలేకనే ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతుని తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## నరేంద్ర విద్యాలయంలో ముందస్తు నూతన సంవత్సరం వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న విద్యార్థులు

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలంలోని లక్ష్మిదేవిపల్లి నరేంద్ర విద్యాయంలో ముందస్తుగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. విదా ్యర్థులు ఉపాధ్యాయులు కేక్‌కోసి సంబరాలు జరుపుకున్నారు, ఆనందం గడిపారు. ఆటలు ఆడారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు మంచి విజయాలు సాధించి ఆందరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్‌రెడ్డి, ఆద్యాపక బృందం టి.అరుణ ",డి.కరుణాకర్,వై.తిరుపతి,ఆర్‌తిరుపతి,పవన్,జి. సునీత,జి. రీనా,ప్రతిభ, మణి తిరుపతి, మమత, లావణ్య,గ్రీష్మ ,రేణుక, జయశల,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సంఘీభావం

జగిత్యాల,ప్రభాతవార్త :



అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ చట్టపరమైన చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో అయ్యప్ప మాలదారుల నిరసన దీక్ష కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపి,అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, హిందూ సాంప్రదా యాలు,దైవ దూషణ సహించరాని నేరంగా చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాముల పక్షాన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## అయ్యప్ప స్వామిపై బైరి నరేష్ వాఖ్యలు అనుచితం

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అయ్యప్పస్వామిపై, హిందూ దేవుళ్ళపై బైరి నరేష్ చేసిన వాఖ్యలు అనుచితమని ఇట్టి వాఖ్యలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విదా ్యసాగర్‌రావు ఖండించారు. శనివారం ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భగవంతుడిని, భక్తులను కించపరిచే విధంగా వాఖ్యలు చేయడం దుర్మార్గమని తెలిపారు. ఈలలు, చప్పట్లు కొట్టగానే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని తెలిపారు. ఎవరి నమ్మకాలు వారివని ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడవద్దని, అన్ని మతాలను గౌరవించాలని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలను ఇంటి వద్దే ప్రశాంతంగా జరుపుకోవాలి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త : నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలని, ఇంట్లోనే వేడుకలు ప్రశాంతంగా పిల్లలు జరుపుకునేలా చూడాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలు, యువకులు మిత్రులతో బయట వేడుకలు నిర్వహించుకుంటే వారు ఇంటికి చేరుకునే వారకు వారిపై తల్లిదండ్రులు పెట్టాలని కోరారు. పోలీసులు బయట వాహనాలపై వేగంగా వెళ్ళే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## భారతదేశ హిందూ సాంప్రదాయాలను కాపాడుకుందాం

### జనవరి 01 వద్దు,ఉగాది ముద్దు.... రాష్ట్ర సంపర్క కో-కన్వీనర్ వేముల సంతోష్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : హిందూ వాహిని జగిత్యాల పట్టణ శాఖ సంయోజక్ మైలారాపు బార్గవ్ ఆధ్వర్యంలో జనవరి 01 వద్దు,ఉగాది ముద్దు అనే కార్యక్రమం నిర్వహించారు.ఒకటోవా తారీఖు అనేది ప్రతి నెలలో వస్తుందని కేవలం రోజులు మారుతాయని ఉగాది రోజు ప్రకృతిలో మార్పు చెందుతుందని అన్నారు.ఆనాటి పురుషులు ఆనాటి పూర్వీకులు ఉగాదిని కొత్త సంవత్సరంగా నిర్వహించారని,కానీ మనం సంస్కృతిని సాంప్రదాయాన్ని పక్కకుతోవ పట్టడానికి కొందరు చేసుకునే వంటి రోజు జనవరి 01 అని రాష్ట్ర సంపర్క్ కో కన్వీనర్ వేముల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాజోజు సంతోష్ అన్నారు.ఈ కార్యక్రమంలో నీలగిరి వికాస్‌రావు,గోపం సాయి ప్రసాద్,వివేక్, మునీంధర్, సంతోష్, రవీంధర్, రామ్‌ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

యువజన కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని




అన్యాయం జరుగుతుందని డబ్బులు ఉన్నోళ్ళకు ఉద్యోగాలను అమ్ముకు ంటున్నారని శనివారం ఛలో ప్రగతి భవన్ ముట్టడికి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట నుండి బయలుదేరుతుండగా జమ్మికుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అక్రమ అరెస్టులకు, కేసులను భయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివ కుమార్ గౌడ్, పింగిళి రాకేష్ ముదిరాజ్, మండల అశోక్ గౌడ్, మానుపాటి సురేష్, గంగారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ చేయూత

### -- బాధితునికి వీల్ చైర్ అందజేత

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

అభాగ్యులకు ఆలయ ఫౌండేషన్ చేయూత అందిస్తుంది. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్



పరిధిలోని మోత్కులగూడానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బిట్ల సురేష్, అబ్బాయి షణ్ముఖ సాయి (15) పోలియోతో బాధపడుతూ ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సూచన మేరకు శనివారం వారికి వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, జీడి వెంకటస్వామి, తాళ్ళపల్లి అఖిల్ గౌడ్, దుబాసి రమాకాంత్, నామిని హరీష్ పటేల్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మధు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గాజుల రేణుక భర్త రాజమల్లు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హస్పటల్‌లో ఆడ్మిట్ కాగా వారి కుటుంబ సభ్యులు సర్పంచ్ గుండేటి మధు యాదవ్‌ను సంప్రదించారు. కాగా వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని నిరుపేద కుటుంబానికి చెందిన వారు అని వారికి సహాయం చేయాలని ఎమ్మెల్యేను కోరిన వెంటనే కేవలం రెండు రోజుల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పందించి 2 లక్షల ఎల్‌ఓసి చెక్కును వారి కుటుంబానికి ఎమ్మెల్యే దాసరి అందజేశారు. కాగా సర్పంచ్ మధు, రేణుక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు వాగేశ్వరి ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంపిక

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు మండల కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని సెక్రటరీ గంద్ర శ్రీనివాస్




రెడ్డి తెలిపారు. జనవరి 2 నుంచి 7వ తేది వరకు పంజాబ్‌లోని ప్రొఫెషనల్ లౌలీ యూనివర్సిటీలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఇంజనీరింగ్ విద్యార్థి 73 కిలోల విభాగంలో నీరజ్ కుమార్ 100 కేజీల విభాగంలో ఎంపికయ్యారని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి క్రీడల్లోనూ పాల్గొనాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల జాయింట్ సెక్రటరీ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

## మహా ఆది సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి హార్థిక సహాయం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో 11 వ వార్డులో మొలుగూరి శ్రీనివాస్ కూతరు నిరోషా అనే విద్యార్థిని జిఎన్ఎమ్(మొదటి సంవత్సరం) మంచిర్యాల ప్రభ నర్సింగ్ కాలేజీ ములుకలలో చదువుతుంది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి వల్ల చదువు మధ్యలో ఆగినందున హస్టల్ ఫీజు నిమిత్తనికి మహా ఆది సేవా సమితి ఆధ్వర్యంలో రూ.7వేలు హస్టల్



ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. మహా ఆది సేవా సమితి, మాదిగ మాదిగ ఉప కులాల, విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తా ఉంది. మాదిగ జాతిలో ఉద్యోగులు, న్యాయవాదులు, డాక్టర్లు, వ్యాపారస్థులు, మహా ఆది శేవాసమితిగా ఏర్పడి మాదిగ, మాదిగ ఉప కులాల విద్యార్థుల కొరకు ఉన్నత చదువు కొరకు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. మొలుగూరి నిరోషాకు ఆర్థిక సాయం చేసిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మొలుగూరి సదయ్య, న్యాయవాది, ప్రభుత్వ టీచర్ స్వామి, మడిపల్లి డాక్టర్ అశోక్(ఆర్ఎంపి) లు పాల్గొని సహాయం చేశారు.

## రమేష్‌ను కఠినంగా శిక్షించాలి

**కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 31, ప్రభాతవార్త**

హరిహర సుతుడు అయ్యప్పస్వామి జన్మ వృత్తాంతంపై అనుచిత వ్యాఖ్యలతో హేళన చేసిన బైరి రమేష్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఇనుగుర్తి మండలానికి చెందిన అయ్యప్పదీక్షా స్వాములు డిమాండ్ చేసారు. ఈమేరకు ఇనుగుర్తి అంబేడ్కర్ సెంటర్‌లో అయ్యప్పస్వాములు శనివారం ధర్నా నిర్వహించారు. బస్సులను నిలిపి నిరసన తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అయ్యప్పస్వామిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి పవిత్ర శబరి క్షేత్రంలో మకరజ్యోతి దర్శనం చేసుకొని దీక్షలు విరమిస్తారని అన్నారు. హిందూ మతాన్ని కించపరచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు.

## నేడు మల్యాలలో అయ్యప్ప ఆలయ వార్సికోత్సవం

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప ఆలయ వార్షికోత్సవాన్ని నూతన సంవత్సరం జనవరి 1న ఆదివారం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఫారెస్ట్



అధికారి గురుస్వామి మిట్టపల్లి లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీ ఆయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు బిక్ష అనంతరం సాయంత్రం మండల పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి దీక్ష స్వాములుతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రోడ్డు నిర్మాణం పనులకు నిధుల మంజూరు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం తాటిపల్లి నుండి జగిత్యాల వరకు వయా బల్వంతపూర్ మీదుగా 7 కిలోమీటర్లు రోడ్డు పునరుద్ధరణ నూతన రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 3 కోట్ల 29 లక్షలు చేసినట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిఎం కేసీఆర్ రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

**-- నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత...**

మల్యాల మండలానికి చెందిన ఆరుగురికి ప్రభుత్వం నుండి ప్రత్యేకించి మంజూరు చేయించిన రూ. 75వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రవిశంకర్ అందజేశారు.

## ఘనంగా మాజీ జెడ్పీటీసి జన్మదిన వేడుకలు

**నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండల మాజీ జెడ్పీటీసి సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు 47వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్ ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మహబూబాబాద్ మాజీ జెడ్పీటీసి సభ్యుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజలకు సేవలందిస్తూ తనదైన శైలిలో ప్రజాధరణ పొందుతున్న వెంకటేశ్వర్లు అభినందనీయుడన్నారు. భవిశ్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ జిలకర యాలాద్రి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, ఓబీసి సెల్ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుళ్ల ప్రణయ్, గ్రామ అధ్యక్షుడు పల్లె యాకయ్యగౌడ్, పయ్యావుల భిక్షం, ఆకులకొమురయ్య, పులి శ్రీను పాల్గొన్నారు.

## ఏమిచ్చి రుణం తీర్చుకోము

### -- రసమయికి ప్రజల బ్రహ్మరథం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఏడాదిగా తొలిపొద్దు కార్యక్రమం నిర్వహిస్తున్న మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ శనివారం తొమ్మిది గ్రామాల్లో పర్యటించారు. తిమ్మాపూర్, రామకృష్ణాకాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి,



రేణికుంట, వచ్చునూర్, నేదునూర్, జూగుండ్ల గ్రామాలలో ఆయన వేకువజామునే పర్యటించారు. గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఉదయం 6.30 గంటల నుండి ప్రారంభమైన రసమయి పర్యటన మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఆయా గ్రామాలలోని లబ్ధిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తూ సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందకు సాగారు, ప్రజల సమస్యలను తెలుసుకుని వ్యవసాయ పనుల గురించి ఆరా తీశారు.

## తుమ్మనపల్లి యువసేన ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదినం సందర్భంగా తుమ్మనపల్లి యువసేన సభ్యుడు గుంటి మధుకర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్ళు అందజేశారు. మన్నెంపల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎంఈవో కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విద్యార్థులకు ప్యాడ్లు, కంపాస్ బాక్సులు అందజేసి మాట్లాడుతూ.... శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నతంగా చదివి 10వ తరగతిలో 10 జిపిఎ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమంకు తమ గ్రామ పాఠశాల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నార్ల అశోక్, రావుల శ్రీనివాస్ గౌడ్, తుమ్మనపల్లి యువసేన సభ్యులు రావుల కృష్ణ, తాళ్ళపల్లి కిరణ్ గౌడ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, కామెర రవి, గొల్ల గణేష్, పార్నంది జగదీష్, బుర్ర వెంకటేష్, గుంటి నవీన్, సాయి, నాగేంద్ర, అజయ్, విక్కి, శివ, సాయి, గణేష్, రఫీ, సురేందర్, నిస్సార్, రాజు, రమేష్, అనిల్, సాగర్, ఇంచార్జీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రావు, ఉపాధ్యాయులు, సిఆర్పీ నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 18వ జాతీయ జంబోరికి ఎంపికైన వావిలాల స్కౌట్‌లు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

తేది 04.01.2023 నుండి 10.01.2023 వరకు రాజస్థాన్ లోని పాలీలో జరిగే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 18వ జాతీయ జంబోరికి జి.ప.ఉ.పా వావిలాలకు చెందిన ఇద్దరు స్కౌట్లు ఐ. శ్రీచరణ్, బి. రాకేష్ ఎంపికైనట్లు జిల్లా ఆర్గనైజర్ కమీషనర్ అడిగొప్పుల సదయ్య తెలిపారు. సుమారు 30వేల మంది స్కౌట్లు గైడ్లు పాల్గొనే ఈ జంబోరిని తేది 04.01.2023 న రాజస్థాన్‌లోని పాలీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించమన్నారు. ఈ జంబోరికి జిల్లా నుండి 43 మంది స్కౌట్స్, గైడ్స్ ఎంపికయ్యారని, వారంతా జంబోరిలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని, ఔన్నత్యాన్ని తెలిపి సంఘటనలను ప్రదర్శించడంతో పాటు స్కౌటింగ్ నైపుణ్యాలైన పయనీరింగ్, ఎస్టిమేషన్, ఫస్ట్ ఎయిడ్, సిగ్నలింగ్, క్యాంప్ క్రాఫ్ట్, అడ్వెంచర్ పోటీలలో ఇతర రాష్ట్ర విద్యార్థులతో పోటిపడతారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెపి నరేందర్ రావు, జిల్లా కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, ట్రైనింగ్ కమీషనర్ షరీఫ్ అహ్మద్, ఉపాధ్యాయులు అభినందించారు.



## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఐ

**-- జిల్లా కార్యదర్శి సదానందం**

**-- ఓదెల మండలంలో సిపిఐలో యాభై మంది యువకుల చేరిక**

**ఓదెల, ప్రభాత వార్త:**

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఐ అని జిల్లా కార్యదర్శి సదానందం అన్నారు. ఓదెల మండలంలోని కొలనూర్, ఉప్పరపల్లి గ్రామాల నుండి 50 మంది యువకులు సిపిఐ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో మండల కార్యదర్శి కోడం స్వామి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం హజరై పార్టీలో చేరే యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ పార్టీలో చేరిన పల్లె రాకేష్ మాట్లాడుతూ.... ఇతర రాజకీయ పార్టీలో కుల వ్యవస్థ అధికం అయ్యిందని, వాటి పట్ల విసుగు చెంది నాటి నుంచి నేటి వరకు ప్రజలలో ముద్ర వేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులమై చేరమన్నారు. తాండ్ర సదానందం మాట్లాడుతూ... నూతనంగా చేరిన వారందరికి సిపిఐ అండగా ఉంటుందని, ప్రజల కోసం అందుబాటులో ఉంటామని, స్వార్ధ రాజకీయాల కోసం మళ్ళీ ఎలక్షన్స్‌లో గెలుపొందడం కోసం పార్టీని మారుస్తారని కానీ సిపిఐ పార్టీ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. ఎన్నికల హామీలను మర్చిపోవడం వల్లనే నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. భవిష్యత్తు లో విద్యార్థులందరికి ఉద్యోగాలు ఇచ్చే విధంగా తమ వంతు కర్తవ్యంగా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకునేది, పోరాడేది కమ్యూనిస్టు లేనని అన్నారు. సిపిఐలో భారీగా చేరికలు ప్రారంభం అయ్యాయని, వారందరిని స్వాగతించి బలమైన కమ్యూనిస్టుల నిర్మాణానికి పునాది వేస్తామని అన్నారు. ఇక నుంచి ప్రజల సమస్యల పట్ల ప్రజా గొంతుకనై స్పందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోడెం స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదయ్ కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, భగత్ సింగ్, నగర కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, పోత్కపల్లి శాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పెల్ల గట్టయ్య, పార్టీలో చేరిన వారు గడ్డం కుమార్, అనిల్, రాజ్‌కుమార్, వెంకటేష్, శ్రావణ్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన ఎమ్మెల్యే రసమయి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో శనివారం తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి వచ్చిన మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ కి దారి నుండి వెళ్తుంటే దిన స్థితిలో ఉన్న భార్యభర్త కుంచం కుమార్ - కొంరవ్వలను చూసి వాళ్ళ దగ్గరికి వెళ్ళి వారి పరిస్థితిని యోగ క్షేమాలను తెలుసుకోగా ఇటీవల యాక్సిడెంట్ అయి మా ఇరువురి కాళ్లు విరగగా ఆపరేషన్ అయ్యి ఇన్ఫెక్షన్ సోకి చీము కారుతుంటే వారి పరిస్థితి చూసి చలించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు ఫోన్ చేసి పేషెంట్ కండిషన్ చెప్పి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించి యాక్సిండెంట్ చేసినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎల్ఎండీ ఎస్ఐ కి చెప్పి వారికి కావాల్సిన మాత్రలకు నగదు సహాయం ఎమ్మెల్యే చేశారు. ఎమ్మెల్యే ఫోన్ చేసిన వెంటనే స్పందించిన వారి ఇంటికి పిఆర్ఓ మహమ్మద్ రియాజుద్దీన్ వచ్చి కాలుకు డ్రెస్సింగ్ చేసిన మాత్రలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మా పరిస్థితి చూసి వెంటనే వైద్య సహాయం అందించి అన్ని విధాల ఆదుకుంటానని మనోధైర్యాన్ని ఇచ్చిన ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్‌పర్సన్ ఎలుక అనిత, ఎస్‌సి, ఎస్‌టి అడ్రస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి మెంబర్ ఎలుక ఆంజనేయులు, సర్పంచ్ బోయిని కొమురయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల భూమి దళితులకే కేటాయించాలి

**-- పౌరహక్కుల రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో దళితులకు చెందిన 30 గుంటల భూమిని అక్రమంగా కబ్జా చేసుకున్న వ్యక్తులు వెంటనే ఆ భూమిని దళితులకు అప్పగించాలని పౌరహక్కుల రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి అన్నారు. శనివారం జమ్మికుంట మండలం తనుగుల



గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ సంఘ నాయకులు మాట్లాడుతూ... 2019వ సంవత్సరంలో తనుగుల గ్రామానికి చెందిన తణుకుల హేమచందర్ రావు దళిత కుటుంబాలకు సర్వే నెంబర్ 169/ఏ/1లో ఇచ్చిన మూడు ఎకరాల 30 గుంటలు భూమిలో 30 గుంటల భూమిని తనుగుల గ్రామానికి చెందిన ఒక భూ కబ్జాదారుడు అధికారుల అండదండతో దళితుల భూమిని కబ్జా చేసి దళితులకు అన్యాయం చేస్తున్నాడని వారు ఆరోపించారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దళితులకు చేస్తున్న న్యాయం ఇదేనా అని వారు ప్రశ్నించారు. దళితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని వారు అన్నారు. వెంటనే కబ్జా చేసిన భూమిని దళితులకు అప్పగించాలని దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ భూ కబ్జా విషయంలో సహకరించిన రెవెన్యూ సిబ్బందిని నాయకులను చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రాజగోపాల్, పౌరహక్కుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారా వినోద్, మోతుపలకుల వెంకట్, మర్వాడి సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళిత లిబరేషన్ ఫ్రంట్ కన్నం లక్ష్మణ్, బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుంచు రాజేందర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, రాం రాజేశ్వర్ రావు, పల్లె ప్రశాంత్, ఇంజం వెంకట స్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఎర్ర ఆదిత్య, జమ్మికుంట మండల కన్వీనర్ దేవునూరి రవీందర్, హుజురాబాద్ కో కన్వీనర్ మదిగంటి వెంకట్ రెడ్డి, రెనుకుంట్ల సాగర్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంట న్యూమిలీనియం ప్లే స్కూల్‌లో ఘనంగా 2023 నూతన సంవత్సర వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో గాలా 2023 నూతన సంవత్సర వేడుకలు న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గాలా 2023 వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య వివిధ రకాల పాటలకు డాన్సులు చేస్తూ కేరింతలు కొడుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలకు విద్యతో పాటు వినోదం కూడా చాలా అవసరమని నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు కన్నుల పండుగగా ఉన్నాయని విద్యార్థులు చేసిన నృత్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆమె ప్రశంసించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ వచ్చే సంవత్సరం అందరికి లాభాలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యూమిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... గడిచిన కాలానికి వీడ్కోలు పలుకుతూ రాబోయే కాలానికి స్వాగతం తెలుపుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ న్యూమిలీనీయం ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, హైస్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, టీచర్స్ వరుణ్ రెడ్డి, హైస్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, టీచర్స్ లావణ్య, రాధిక, మమత, మాధవి, గౌరీ, శారద తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడమే ఆయన లక్ష్యం

## - భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్

## - రానున్న రోజుల్లో జడ్పీటీసీ అవ్వాలి.. గ్రామస్తులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రజాసేవలో భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్. జిల్లా కేంద్రాన్ని అనుకొని ఆదిలాబాద్ మండల పరిధిలో గల భీంసరి గ్రామంలో ఎంపీటీసీ బిక్కి గంగాధర్ అయ్యాక అనేక సేవా కార్యక్రమాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామస్తుల ఆశీర్వాదాలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న అనేక అభివృద్ధి పథకాలను కూడా గ్రామస్తుల ముందుకు తీసుకెళ్లి గ్రామస్తులకు పథకాల ద్వారా వచ్చే మేలును అవగాహన చేస్తున్నారు.

**ఆయన సేవలలో గుర్తింపు తగ్గ సేవలు...**

పేద వృద్దుల కోసం కష్టపడి 91 మందికి వారం రోజుల పాటు కష్టపడి పలు ప్రభుత్వకార్యాలయాలు తిరుగతూ వృద్దులై అకాగితం ఈ కాగితం లేకుఆన్న వాళ్లకి సంబంధించిన సర్టిఫికెట్లు సేకరించి పింఛన్లు దగ్గరుండి ఆప్లై చేసి వృద్దులకు అండగా నిలిచారు. ఇప్పటి వరకు 70కిపైగా వివాహం చేసుకున్న కుటుంబ సభ్యులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, షాదీముబారక్ చెక్కులను దగ్గరుండి ఇప్పించడం జరిగింది. అంతేకాకుండా అనారోగ్య బారినపడి కుటుంబ పోషణలో బాధపడుతున్న వారికి కూడా సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే జోగురామన్న సహకారంతో అందించారు.ఆయన ఆధ్వర్యంలో నిర్మాణ పనులు అయితే అంతా ఇంతా కాదు బుద్ధ విహార్ నిర్మాణానికి రూ.5లక్షలతో దత్త మందిర్, బీసీ కమ్యూనిటీ హాల్ (బేస్తా సంఘం) రూ.5లక్షలు, పూలాజీ బాబా ధ్యాన మందిరం రూ.10లక్షలతో మేర సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ రూ.5లక్షలతో పాటు మాదిగల ఎస్సీ కమ్యూనిటీ హాల్ కూడా నిర్మాణానికి క కృషి చేశారు. రైతులకు రాకపోకల్లో ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని వ్యవసాయ పొలాలలోకి వెళ్లే రహదారులు అధ్వానంగా ఉండడంతో ఎంపీటీసీ స్పందించి రైతులకు మేలు చేకూర్చాలని లక్ష్యంతో భీంసరి నుంచి మల్లాపూర్ వరకు రూ.5లక్షలతో భీంసరి నుంచి జందాపూర్ వరకు రూ.5 లక్షలతో భీంసరి నుంచి ఆదిలాబాద్ పాత పానాది వరకు రూ.5లక్షలతో గ్రావెల్ రోడ్లు వేయడం జరిగింది. ఈఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీటీసీ విక్కీ గంగాధర్ వెంట మాజీ మంత్రి ప్రస్తుత ఆదిలాబాద్ శాసన సభ్యులు జోగురామన్న తోడునీగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో చేయూతగా ఉంటూ ఎంపీటీసీని ప్రోత్సహిస్తూ ఎంపీటీసీ పరిధిలో గల గ్రామ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడానికి ప్రధాన పాత్ర పోషించారు. అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా ఆయన గ్రామంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ తోడునీడగా వాళ్లకు అండగా నిలుస్తూ వారి గ్రామంతో పాటు చుట్టు పక్కల ఎక్కడైనా అనారోగ్య పాలన పడ్డ వ్యక్తులకు కూడా ఆయన చేయూతను అందిస్తూ ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. కరోనా సమయంలో కూడా పలు సేవ కార్యక్రమాలు చేసి వలస కూలీలకు అన్నదాన కార్యక్రమాలు, కరోనా వచ్చిన రోగులకు పండ్లు, ఫలాలు అందిస్తూ కరోన సమయంలో కూడా సేవలందించి ఉదారతాను చాటుకున్నారు. ఈయన సేవలు చూస్తూ ఉన్న గ్రామస్తులు పలువురు రాబోయే ఎలక్షన్‌లో ఆదిలాబాద్ జడ్పీటీసీగా కూడా పదవులు అందుకుంటే మరికొంత మందికి సహాయం చేసే గుణం ఉందని పలువురు వాపోతున్నారు.





## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డోంగ్రే మారుతి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారులపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజాన్ని అవమానపర్చే విధంగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు.ఆదివారం ఇంద్రవెల్లికి వస్తున్న రేంజర్ల రాజేశ్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం అక్కడ నుంచి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్సైకు వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు చింతవార్ సంతోష్, టేహరే గణేష్, శివకుమార్, దేవపూజే మారుతి, కేంద్రే శ్యామ్, కైలాస్, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు, మండల అధ్యక్షుడు ఆరేల్లి రాజలింగు, విజయ్‌సింగ్, కేంద్రే బాలాజీ, రాథోడ్ బీంరావు, సంతోష్, నరేష్ పాల్గొన్నారు.



## టీడీపీలో పలువురు చేరిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజక వర్గంలోని ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌లో తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో పలువురు యువకులు టీడీపీలో చేరారు. గుళ్లపల్లి ఆనంద్ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు యువకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముక్త ప్రశాంత్, కొట్టేవార్ సాయి, రంగుల రాజశేఖర్‌గౌడ్, శ్రీకాంత్, రాజు, ఆశీర్వాద్, శ్రీనివాస్‌రెడ్డి, సూరజ్‌కుమార్, తానాజీ, పి రాజు, మార్కండి తదితరులు పార్టీలో చేరారు. పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరురుతున్నారన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి అల్లూరి రాజారెడ్డి ముఖ్య అతిథి హాజరై పార్టీ పటిష్ట కోసం పాటుపడాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్, బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆత్రం జ్ఞానసుద, ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మరమ్, తల్లిపెల్లి రాజేశ్వర్, కడే రాములు, పోతారెడ్డి జనార్ధన్ భారతి, హాతిహార ప్రభాకర్, సురేష్‌కుమార్, సంతోష్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## పరామర్శించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, తండ్రి రిటైర్డ్ టీచర్ గడ్డం భూమారెడ్డి ఇటీవలి కాలంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. వారితో పాటు గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు సబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ధర్మపురి రాగవులు, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, పట్టేపు మహేందర్, మోహన్‌రెడ్డి, అశోక్, సిర రమణ పాల్గొన్నారు.



## పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తల్లింద్రులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్ తిలావత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం, పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహారం లోపంతో రక్త హీనత కలిగి అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఆరోగ్యవంతమైన ఆహారం, విజ్ఞానం అనే అంశంపై పిల్లల తయారు చేసిన పోషకాహార ప్రదర్శన జరిపి వివరించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసు నియామకాల అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి ప్రగతి భవన్ ముట్టడిపై ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు సోమాసే వెంకట్‌రావు, గాయక్‌వాడ్ భగవాన్, సోన్ కాంబ్లే, జితేందర్, గైక్వాడ్ అజయ్‌లను ముందస్తు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు.

# రాష్ట్ర విద్యావైజ్ఞానిక ప్రదర్శనపై సమన్వయ సమావేశం

**నిర్మల్, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి సమావేశ మందిరంలో శనివారంరోజు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీతో కలిసి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి, అభిరుచి కలిగించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని, మొదటిసారిగా రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించడానికి ఎంచుకోవడం, మన జిల్లాకు గర్వకారణం అని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శన నిర్మల్‌లోని కొండాపూర్‌లో గల సేయింట్ థామస్ పాఠశాలలో జనవరి 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆయన తెలియజేశారు. 33జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, అన్నిశాఖల సమన్వయంతో పనిచేసి, జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్యంగా వచ్చిన వారికి వసతి, భోజన సదుపాయం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, అన్ని సౌకర్యాలతో మంచి వసతి, భోజన సదుపాయం చేయాలని సూచించారు. ప్రదర్శన జరిగే మూడు రోజులు ప్రజాప్రతినిధులు అందరూ అందుబాటులో ఉండి, రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, వచ్చిన వారికి వసతి, రవాణా సౌకర్యం వంటివి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ మూడు రోజులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖని, అలాగే ఆరోగ్యపరమైన సమస్యల నివారణకు ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖలు తమ తమ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటుచేయాలని అన్నిశాఖల వారిని కోరారు. 2 ప్రత్యేక టెలిస్కోపులు ఏర్పాటుచేసి ఉపాధ్యాయులు రాత్రి సమయంలో ఆకాశాన్ని వీక్షించే విధంగా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు రోజులు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ నుంచి ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రదర్శనల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్‌కు వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మూడు రోజులపాటు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ, రవాణాశాఖ, అగ్నిమాపకశాఖ, ఆరోగ్యశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు

### - టియుడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కొందూరి రవీంధర్ అన్నారు. శనివారం రోజు నిర్మల్ పట్టణంలోని ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో జర్నలిస్టులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజెయు జిల్లా అధ్యక్షులు రవీంధర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్యలు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జనవరి 2 సోమవారం రోజున జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి వరకు యూనియన్ సభ్యులు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట, డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట, అలాగే జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిరసన కార్యక్రమాలు తెలిపి ఆయా కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, కార్యదర్శి సట్ల హన్మాండ్లు, అసోసియేట్ కార్యదర్శి రషీద్ ఆలం, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ అజాం, జహీర్ అస్మి, అజాముద్దీన్, శేషగిరి రాజు, భోజన్న పాల్గొన్నారు.



## 2023 కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఐజెయు అధ్యక్షులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ప్రముఖ ఉర్దూ దినపత్రిక దబాంగ్ సహపత్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షులు కొందూరి రవీంధర్, ఎడిటర్ రషీద్ ఆలంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీంధర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ఉర్దూ పత్రిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ముందు ముందు ప్రజల సమస్యల పరిష్కారంలో ముఖ్యభూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సట్ల హన్మాండ్లు, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ ఆజాం, జహీర్ ఆస్మి, అజాముద్దిన్, శేషగిరి రాజు, భోజన్న, బక్కూరి రవీంధర్, కె.వెంకటస్వామి, పాల్గొన్నారు.



## రైతుబంధు వచ్చేలా చర్యలు తీసుకోండి

**ముధోల్, ప్రభాతవార్త :**
ముధోల్ నియోజకవర్గంలోని కొందరు రైతులకు సాంకేతిక సమస్యల వల్ల రైతుబంధు రావడం లేదని, సమస్యని పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను శనివారం కలిసి విన్నవించారు. హైదరాబాద్‌లోని ఆయనను కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం చెరువులు, కాలువలు రోడ్ల అభివృద్ధికి కొంత భూసేకరణ చేయగా సంబంధిత పట్టాలో మిగిలిన భూమికి రైతుబంధు రావడం లేదన్నారు. దీంతో రైతులు పంటపెట్టుబడి సహాయం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులకు సంబంధిత నివేదిక ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని చీఫ్ సెక్రటరీ హామీనిచ్చారు.



# నిర్మల్ వార్త

## రేపటి నుంచి నిర్మల్‌లో అష్టాంగ యోగా కార్యక్రమం

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని నాయుడివాడలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అష్టాంగ యోగా కార్యక్రమం ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. 10 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండున్నర గంటల చొప్పున యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

## భీమన్నగుట్ట అన్యాక్రాంతంపై ముదిరాజుల దృష్టి

### - సంఘ భవనానికి 5 ఎకరాలు కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 1000 ముదిరాజ్ కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంతవరకు కమ్యూనిటీ హాల్ కోసం కానీ, భీమన్న, పెద్దమ్మతల్లి దేవాలయాల నిర్మాణానికి అనువైన స్థలం ఉన్నప్పటికీ అది అన్యాక్రాంతం కావడంతో ముదిరాజుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మన లక్ష్మన్న ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు రొక్కడి గంగన్న, దారవేణి రాము ముదిరాజ్‌లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం రోజు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి గాంధీపార్కులో తమకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. తాతముత్తాతల నుంచి తాము భీమన్న దుబ్బ పేరుతో ఉన్న ప్రస్తుత గాంధీపార్కులో భీమన్న దేవునితో పాటు పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహిస్తామని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ ఈ స్థలాన్ని గాంధీ పార్కుకు కేటాయించడంతో తమ దేవున్ని తాము పూజించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ జగన్‌మోహన్‌కు విజ్ఞప్తి చేయగా నాలుగు గుంటల స్థలాన్ని మాత్రమే గాంధీపార్కు అభివృద్ధి కమిటీతో చర్చించి అందజేయడం జరిగిందన్నారు. సర్వేనంబర్ 346/4లో సుమారు 151 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భీమన్న దుబ్బ ఇప్పటికే అన్యాక్రాంతం కాగా ప్రస్తుతం 20 నుంచి 26 ఎకరాల గాంధీపార్కులో పశ్చిమాన పాల కేంద్రంతో పాటు యోగశాలను ఏర్పాటుచేసుకున్నప్పటికీ ముదిరాజులకు సంబంధించిన ఈ స్థలంలో కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం అనుమతించాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ఎంపీ సోయంబాపురావు, ఎమ్మెల్సీ తమకు సహకరించాలని, దీనిపై రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు.

**మా భూమి మాకు కావాలే : ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య ముదిరాజ్....**
గాంధీపార్కులో ముదిరాజులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సలెంధర్ శివయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్న ప్రభుత్వం తమకు ఈ భూమిని కేటాయించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. 100 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో తమ సామాజిక వర్గానికి చెందిన భీమన్న దేవుని పండుగను జరుపుకు ంటూవస్తున్నారని, ఈ భూమిపూ పూర్తిహక్కు తమకు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం తమకు చెప్పకుండా ఇక్కడ గాంధీపార్కును ఏర్పాటుచేసి ముదిరాజులకు తీరని అన్యాయం చేసిందన్నారు. భీమన్న దేవునికి చెందాల్సిన 5 ఎకరాలకు వెంటనే ఇప్పించాలని, లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# పాఠశాలల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు మనఊరూ మనబడి

## ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకే మన ఊరూ మనబడి కార్యక్రమానికి సీఎం కేసిఆర్ శ్రీకారం చుట్టారని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం పీఆర్‌టియూటీఎస్ రాష్ట్ర క్యాలెంబర్ 2023, జిల్లా టేబుల్ క్యాలెండర్ 2023ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం కేసిఆర్ కృషిచేస్తున్నారని, పేద బడుగు బలహీన దళిత గిరిజన, మైనారిటి వర్గాల పిల్లలకు ఆంగ్ల మాధ్యమాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలోని మైనార్టి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ట్రైబర్ వెల్ఫేర్, జ్యోతిపూలే రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించి ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత చదువును అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ విద్యార్థులు జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా సీఎం కేసిఆర్ కృషిచేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ప్రతీ జిల్లాలో మెడికల్ కాలేజీలు కూడా సీఎం కేసిఆర్ నెలకొల్పటం జరిగిందని తెలిపారు. సీఎం కేసిఆర్‌తో మాట్లాడి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు జరిగే విధంగా కృషిచేస్తానని, పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతీ ఒక్కరు కృషిచే యానలి సూచిం చారు. ఈ కార్యక్ర మంలో పీఆర్‌టియూటీఎస్ నాయ కులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, ఆడే ప్రకాష్,గడ్డం బిక్షపతి, ఎనగంటి భిక్షపతి, రాంటెంకి బాబురావు, మడావి హనుమంతు, సునార్కర్ చైతన్యకుమార్, తంగడపల్లి రాకేష్, మహాకళ, రాజా కమలా కర్‌రెడ్డి, పి. సాంబ శివరావు, పర్శ చంద్రశేఖర్, ముంజంపల్లి రమేష్, తిరుపతి, రాజేశ్వర్‌రెడ్డి, జాడి దేవాజి, కొయ్యాడ సుభాష్‌గౌడ్, గోడం భరత్‌రావు, ఘనపురం సంపత్, జాడి శ్రీనివాస్, శివకుమార్, రతన్‌గైన్, ఇందారపు వికాస్, కొయ్యాడ శ్రీనివాస్, భువనరిగి శశికాంత్, గంగాభవాని, బైరి వరలక్ష్మి, సునిత, గుళ్లపల్లి రవి శంకర్, లెవన్‌కుమార్, పొలదాసరి రాంచెందర్, దెబ్బటి సత్యనారాయణ, మామిడాల శ్రీశైలం, బాలునాయక్, సమత, సుజాత, సుబ్బ లక్ష్మి,ధనలక్ష్మి, ఓం ప్రకాష్, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపోదించాలి

### తిర్యాని ఎంఈవో వెంకటేశ్వర స్వామి

*తిర్యాని,ప్రభాతవార్త;*



విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపోదించాలని తిర్యాని మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి పేర్కొన్నారు. శనివారం తిర్యాని మండలంలోని సుంగాపూర్, గుడిపేట్, మోహిందా, రాళ్ళకన్నేపల్లి, తదితర మండల పరిషత్ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విద్యార్థులు ఆశించిన అన్ని సామార్థ్యాలు సాధించేలా కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. బోధనోపక రణాలతోనే విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థుల సామార్థ్యాలను ఎప్పటికప్పుడు సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. మద్యాహ్న బోజన పథకాన్ని నిర్విరామంగా నిర్వహించాలని, ప్రతి పనిదినం క్రమం తప్పకుండా నిర్వహించాలని అలాగే దీనికి సంబంధించిన యాప్‌లో విద్యార్థుల హజరును నమోదు చేయడంతో పాటు ఎస్ఎంఎస్‌ను క్రమం తప్పకుండా పంపించాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా వారిని ప్రోత్సహించాలని అలాగే తరగతి గదులు విద్యార్థులను ఆకర్షించే విధంగా ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని ఆయన కోరారు.

## ఈనెల 4న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబీషన్

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికితీయడానికి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబీషన్ జనవరి 4న ఏర్పాటు చేయనున్నట్లు గిరిజన సంక్షేమ ఉప సంచాలకులకు మణెమ్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పీఎంఆర్సి కార్యాలయంలో ఎగ్జిబీషన్ నిర్వహణ సన్నాకహ కమిటి సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి ఆదేశాలతో ఈనెల 4వ తేదీన సంబంధిత ఏటిడిఓల పర్యవేక్షణలో ఏటిడిఓ డివిజన్ కేంద్రాలైన ఆసిఫాబాద్, జైనూర్, కాగజ్‌నగర్ కేంద్రాలలో సైన్స్ ఎగ్జిబీషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సైన్స్ ఎగ్జిబీషన్‌లో జిల్లాలోని 46 ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఆరు అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులను అంశాల వారిగా ఇద్దరిని ఎంపిక చేసి జనవరి 10వ తేదీన ఉట్నూర్ కేంద్రంలో నిర్వహించనున్న ఐటిడిఏ లేవల్ నాలుగు ఉమ్మడి జిల్లాల సైన్స్ ఎగ్జిబీషన్ ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ సైన్స్ ఎగ్జిబీషన్ విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసీఎంఓ ఉద్దవ్, ఏటిడిఓ ఖమర్ హుస్సేన్, పురుషోత్తం, జిసిడిఓ శకుంతల, కమిటి సభ్యులు డి. శ్రీనివాస్, స్వర్ణలత, సీహెచ్ ప్రసాద్, ప్రీతి, వమేష్, సోనేరావు, వామన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల రాస్తారోకో

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



హిందూ దేవుళ్లపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన నిందితుడిని శిక్షించాలని కోరుతూ అయ్యప్ప స్వాములు రాస్తారోకో నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం నుండి బైక్ ర్యాలీతో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ చేరుకున్నారు. అనంతరం అంతరాష్ట్ర రహదారిపై ధర్నా నిర్వహించి ఆసిఫాబాద్ సీఐ రాణాప్రతాప్‌కు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై అయ్యప్ప స్వామిపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేస్తూ హిందూ మతాన్ని కించపరిచిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు మల్లేష్, వేణుగోపాల్, వెంకటేష్‌గౌడ్, విశాల్, మోహన్, సంతోష్, చంద్రమోహన్, స్థానికులు గుండా ప్రమోద్, వేణుగోపాల్, ఇతర స్వాములు పాల్గొన్నారు.

## శెట్‌పల్లిలో కార్డెన్ సెర్చ్

*పెంబి,ప్రభాతవార్త :*



శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని ఖానాపూర్ సీఐ అజయ్‌బాబు అన్నారు. శనివారం పెంబి మండలంలోని శెట్‌పల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ చేసి 24 సైకిళ్లను 7 ఆటోలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. వాహనాల మీద ఉన్న పెండింగ్ చలాన్‌లను క్లీయర్ చేపించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. డిసెంబర్ 31 సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవద్దని సూచించి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో పెంబి ఎస్‌బి రజినికాంత్ గారు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో అయ్యప్ప స్వాములు ర్యాలీ

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



హిందూ దేవుళ్లపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన నిందితుడిని శిక్షించాలని కోరుతూ శనివారం అయ్యప్ప స్వాములు, హిందువుల ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. న్యూకాలనిలోని అయప్ప స్వామి ఆలయం నుండి రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై, అయ్యప్ప స్వామిపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేస్తూ హిందూ మతాన్ని కించపర్చిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బైరి నరేష్‌పై పీడియాక్టు కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

*పెంబి,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను గఘనంగా జరిపారు. చిన్నారులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల కరెస్పాండెంట్ పుప్పాల మల్లేష్, ఉపాధ్యాయులు కైలాస్, వినోద్, శిరీష, శ్రీలత, సుజాత, రాజమణి, సౌజన్య పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాది వేడుకలతో పాఠశాల విద్యార్థులు, ఉపాద్యాయులు

*నస్పూర్, ప్రభాతవార్త :*

సిసిసి నస్పూర్‌లోని ఆదిత్య ఉన్నత పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. తరువాత కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పాఠశాల కరస్పాండెంట్ గోపతి సత్తయ్య మాట్లాడుతూ... గతించిన కాలాన్ని మననం చేసుకుంటూ, వర్తమానంలో చేయాల్సిన మంచి పనుల గురించి భవిష్యత్తుకు ఎలా పునాదులు వేసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు అప్పని తిరుపతి, విద్యార్థినీ విద్యార్థులు ఉపాద్యాయులు పాఠశాల పోషకులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం, యెగ్గెనకు అవార్డుల పంట

<u>మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎయిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ఎగ్గెన శ్రీనివాస్ గారికి అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ వ్యాప్తంగా అధునాతన టెక్నాలజీతో ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలో అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించినందుకు గాను ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతులైన 22 మంది శస్త్రచికిత్స నిపుణులలో ఒకరుగా శ్రీనివాస్ ఎంపికయ్యారు. దీనికి గాను డిసెంబర్ నెల 6న దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ ఆర్థోపెడిక్ సదస్సులో పాల్గొనే అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకోవడమే కాక ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును కూడా అందుకున్నారు. 5 వేలకు పైగా అత్యాధునిక శస్త్ర చికిత్సలో నైపుణ్యం ప్రదర్శించినందుకు గాను మరోసారి ప్రతిష్టాత్మకమైన తెలంగాణ హెల్త్‌కేర్ అవార్డు వైద్యరత్న కూడా జలవిహార్ (హైదరాబాద్) లో అందుకోవడం



ఆయన సేవలకు నిదర్శనంగా అనుకోవచ్చు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...5 ఏళ్ళ చిన్నారి నుండి 103 ఏళ్ళ వృద్దుల వరకు హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్ళకుండా మంచిర్యాల లోనే అతి తక్కువ ఖర్చుతో అధునాతన శస్త్ర చికిత్సలు చేసి విజయ వంతం చేయడం జరిగింద న్నారు. ఈ అవార్డులు నాపై బాధ్యతను పెంచాయని మరింత సేవలు చేయడానికి ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయని తెలిపారు. నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహక రించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీనివాస్‌కి ఈ అవార్డులు రావడం పట్ల తోటి వైద్యులు మిత్రులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.



# మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**- రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

<u>నిర్మల్, ప్రభాతవార్త :</u>

జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో శనివారం రోజు మన ఊరు మనబడి కార్యక్రమంపై రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని విద్యార్థులలో విద్యాప్రమాణాలు పెంచడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి పథకం ప్రవేశపెట్టారని, ఈపథకం మొదటి దశలో మన జిల్లాలో ఎంపికైన 260 పాఠశాలలకు 81 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అలాగే మండలానికి రెండు పాఠశాలల చొప్పున మొత్తం 38 మోడల్ పాఠశాలలను ఎంపికచేసి, వాటి పనులను దాదాపు పూర్తిచేశామన్నారు. 38



పాఠశాలలను జనవరి 7వ తేదిలోపు ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి జనవరి 9న రెండు పాఠశాలలను ప్రారంభించే అవకాశం ఉందని, అధికారులు ఈ పాఠశాలలను రంగులతో అందంగా కనబడునట్లు పూర్తిగా సిద్దం చేయాలని ఆదేశించారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఇతర ప్రజాప్రతినిధులందరూ ఏఈలతో కలిసి, మోడల్ పాఠశాలలను సందర్శించి, పనుల ప్రగతిని పరిశీలించి పనులు పూర్తగునట్లు శ్రద్ద వహించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీంధర్‌రెడ్డి మన ఊరు మనబడి పనులపై నాడు-నేడు ఫోటోలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ పనుల ప్రగతిని వివ రించారు. మోడల్ పాఠశలల పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధిక ారులను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. జనవరి 7లోపు 38 పాఠశాలలను పూర్తి చేయాల న్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలను తాను అడిషినల్ కలెక్టర్లు 38 పాఠశాలలను విభజించుకుని జనవరి 7వ తేది మొత్తం పాఠశాలలను విజిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మెన్, ఎంపిపి రామేశ్వర్, ఈఈలు శంకరయ్య, అశోక్‌కుమార్, సెక్టోరల్ అధికారులు, మండల విద్యాధికారులు, ఇంజనీరింగ్‌శాఖ ఏఈలు, విద్యాశాఖ సిబ్బంది, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పీటీసి జన్మదిన వేడుకలు

<u>నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త</u>

మండల మాజీ జెడ్పీటీసి సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు 47వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్



ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మహబూబాబాద్ మాజీ జెడ్పీటీసి సభ్యుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజలకు సేవలందిస్తూ తనదైన శైలిలో ప్రజాధరణ పొందుతున్న వెంకటేశ్వర్లు అభినందనీయుడన్నారు. భవిశ్యతు_లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ జిలకర యాలాద్రి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, ఓబీసి సెల్ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుళ్ల ప్రణయ్, గ్రామ అధ్యక్షుడు పల్లె యాకయ్యగౌడ్, పయ్యావుల భిక్షం, ఆకులకొమురయ్య, పులి శ్రీను పాల్గొన్నారు.

## రమేష్‌ను కఠినంగా శిక్షించాలి

<u>కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 31, ప్రభాతవార్త</u>



హరిహర సుతుడు అయ్యప్పస్వామి జన్మ వృత్తాంతంపై అనుచిత వ్యాఖ్యలతో హేళన చేసిన బైరి రమేష్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఇనుగుర్తి మండలానికి చెందిన అయ్యప్పదీక్షా స్వాములు డిమాండ్ చేసారు. ఈమేరకు ఇనుగుర్తి అంబేడ్కర్ సెంటర్‌లో అయ్యప్పస్వాములు శనివారం ధర్నా నిర్వహించారు. బస్సులను నిలిపి నిరసన తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అయ్యప్పస్వామిని ఎంతో భక్తి శ్రద్దలతో పూజించి పవిత్ర శబరి క్షేత్రంలో మకరజ్యోతి దర్శనం చేసుకొని దీక్షలు విరమిస్తారని అన్నారు. హిందూ మతాన్ని కించపరచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీరాం, చందర్, వీరేష్‌లతో పాటు పలువురు మాలధారణ స్వాములు పాల్గొన్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# నిర్మల్ వార్త

## రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అర్హులైన దివ్యాంగులు నిర్ధారణ పత్రాలు అందజేయాలి

**- మంచిర్యాల మండల రాజస్వ అధికారి రాజేశ్వర్**

<u>మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

ప్రభుత్వం పేదవారికోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తుది జాబితలో ఉన్న అర్హులైన దివ్యాంగులు జనవరి 2వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా వారి సదరం / అంగవైకల్య నిర్ధారణ పత్రాలను మండల తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని మంచిర్యాల మండల తహశీల్దార్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల మండల పరిధిలో రెండు పడకగదుల పథకంలో లబ్దిదారుల ఎంపిక కొరకు మీ సేవ నుండి 2 వేల 958 ధరఖాస్తులు రాగా వీటిపై విచారణ జరిపి, అభ్యంతరాలు స్వీకరించి 27 మంది అనర్హులను గుర్తించడం జరిగిందని, 1 వేయి 621 మంది అర్హుల తుది జాబితాను తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇట్టి జాబితా నుండి దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్దతిన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## రబీంద్ర ఉన్నతపాఠశాలలో పుస్తక ప్రదర్శన

<u>ముధోల్, ప్రభాతవార్త :</u>





ముధోల్ మండల కేంద్రంలోని రబీంద్రా ఉన్నత పాఠశాలలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం సుమారు 500 కు పైగా వివిధ రకాలైన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచినట్లు ప్రధానోపాధ్యాయులు ఆసంవార్ సాయినాథ్ తెలిపారు. పుస్తకాలు చదవడం వల్ల వచ్చే లాభాలు, గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో ఎలాంటి జ్ఞానం పెరుగుతుందో వివరించారు. ఈ పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా, ఆసక్తిగా పాల్గొని పాఠశాలలో ఉన్న పుస్తకాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేంధర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, పాఠశాల చైర్మెన్ భీంరావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపుకార్డుల కొరకు పేర్లు నమోదు చేసుకోవాలి

<u>కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త</u>

మండలంలో పని చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులు కార్మికశాఖలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కా మురళి కోరారు. కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమపథకాలలో లబ్ది పొందేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, వివిధ సందర్భాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందవచ్చున్నారు.

# సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాల ముగింపు సభ పోస్టర్‌ను శనివారం కమాన్‌పూర్ బస్టాండ్ ఆవరణలో మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జనవరి 3న సావిత్రి బాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా మహిళా చైతన్య సదస్సులు, మాసోత్సవాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా జనవరి 3న కాటారం బిఎల్ఎం గార్డెన్‌లో ఉదయం 11గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత, మహిళా నాయకురాల్లు , వార్డు సభ్యులు, ఆదివరహా స్వామి దేవాలయ డైరెక్టర్ కమ్మగోని మౌనిక, ఎండి.హసీనా, భూపల్లి జ్యోతి, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సిద్ధిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, జూలపల్లి ఉప సర్పంచ్ పొలుదాసరి సాయి కుమార్, బిఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, గుర్రం లక్ష్మిమల్లు, బాద్రపు మల్లేష్, గొడిశెల సంపత్ తదితరులున్నారు.



# వైద్య ఖర్చులకై ఆర్థిక సహాయం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన చిప్పకుర్తి శివానీ 5 సంవత్సరాల పాప గత కొన్ని నెలలుగా పేగు వాపు, కడుపులో సమస్యతో బాధ పడుతుంది.ఆమె సమస్య తెలుసుకున్న ఛత్రపతి శివాజీ యువసేన వారు విరాళంగా 20వేల రూపాయలను సేకరించారు. వైద్య ఖర్చుల కోసం సేకరించిన 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపల్లి సతీష్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, నాయకులు మల్యాల శేఖర్, మోర ప్రశాంత్, జంగపల్లి రవి, మల్లారపు అరుణ్, గీసా సంపత్, కొండా సురేష్, వినీత్ తదితరులున్నారు.



## పట్టణ మాస్టర్ ప్లాన్ సలహాలు సూచనలు తెలుపవచ్చు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణమునకు సంబంధించిన ముసాయిదా మాస్టర్ ప్లాన్ జివో నం.238 తేది.2022 డిసెంబర్ 15 ప్రకారము ఆమోదించబడినది.దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసులను పురపాలక సంఘ కార్యాలయం,జగిత్యాల నోటీసు బోర్డుపై ప్రకటించింది. ఇట్టి దానిపై ఆసక్తి గల ఏ వ్యక్తి అయిననూ వారి యొక్క సలహాలు, సూచనలు లేదా ఆక్షేపణలు వ్రాత పూర్వకంగా ప్రత్యక్ష్యంగా గానీ పరోక్షంగా గానీ (60) దినములలోగా అనగా తేది 2022 డిసెంబర్ 31 నుండి 2023 ఫిబ్రవరి 28 వరకు కార్యాలయ పని వేళలలో పురపాలక సంఘం, జగిత్యాల యందు సమర్పించుటకు కోరనైనది.

## మంత్రి కొప్పుల ఈశ్వరన్న సిడి ఆవిష్కరణ




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా వాసులు కొప్పుల ఈశ్వరన్న సైన్యం సూర్యపేట జిల్లా నాయకులు మల్లయ్య, మల్లేష్, సందీప్‌లు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,అనంతరం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారిపైన ఉన్న అభిమానంతో రచించిన ప్రజా నాయకుడు కొప్పుల ఈశ్వరన్న పాటల సిడిని మంత్రి రిలీజ్ చేశారు.

# అధునాతన సౌకర్యాలతో ఆర్టీసి లాభాలను గడించాలి

**మొదటి పేజీ తరువాయి...**

**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

కరీంనగర్ -2 డిపోకు కేటాయించిన లగ్జరీ బస్సులో రేర్ కేమెరాతోపాటు బస్సులోపల ప్రత్యేకంగా రెండు కెమెరాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఆకస్మికంగా అగ్నిప్రమాదాలు సంబవించినప్పుడు సిగ్నల్ ద్వారా డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుందని దీనితో బస్సును వెంటనే నిలిపివేసి తక్షణ సహాయ చర్యలను తీసుకోగలుగుతామని పేర్కొన్నారు. ప్రయాణీకుల గమ్యస్థానం చేరుకోగానే తెలిపేలా మైక్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని లెగ్‌రూమ్ కూడాపెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త బస్సులను ఆర్‌టిసి కొనుగోలు చేసిందని అందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రెండు బస్సులను కేటాయించారని తెలిపారు. 1 కరీంనగర్ -2 డిపోకు, మరొకటి జగిత్యాల జిల్లా కోరుట్లకు కేటాయించారని తెలిపారు. దశలవారిగా మరిన్ని బస్సులు అందుబాటులోకి రానున్నయని తెలిపారు. బస్సులను కరీంనగర్ హైద్రాబాద్ మధ్య ప్రయాణం కోసం వినియోగిస్తారని తెలిపారు. అనంతరం బస్సులోని సౌకర్యాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజనల్ మేనేజర్‌లు చందర్‌రావు, రవిశంకర్, డిపో మేనేజర్‌లు మల్లయ్య, భూపతిరెడ్డి విజేలెన్సి ఆఫీసర్లు రవీందర్, 2డిపో సిబ్బంది పాల్గోన్నారు.





# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పట్టణంలోని స్మార్ట్ కిడ్జ్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండల విద్యాధికారి సురేందర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలు తిలకించి పిల్లలను ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యంను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి బాలసాని వెంకటేశం, ప్రిన్సిపాల్ శైలజ, రామక్రిష్ణతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు, నాన్నమ్మలున్నారు.

## పేరెంట్స్ విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో శనివారం పేరెంట్స్- విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ దిలీప్ కుమార్ హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల మధ్య సంబంధం ఎలా కలిగి ఉండాలి, వారి మనసుని, వారి సామర్థ్యాలను ఎలా అర్థం చేసుకొని వారిని ఏ విధంగా ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలంటే పేరెంట్స్ యొక్క బాధ్యత ఏమిటి అనే విషయాల పట్ల, అలాగే పిల్లల్ని పదే పదే మొబైల్ చూడటం లాంటి వ్యసనాల నుంచి వారిని ఎలా దూరం చేయాలి అనే అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దిన్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రశ్నాపత్రంలో అన్ని సెక్షన్లలోని ప్రశ్నలకు ఛాయిస్ ఇవ్వాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పదకొండు పేపర్లకు బదులుగా ఆరు పేపర్లుగా నిర్వహించాలని నిర్ణయించటం అభినందనీయమని, అయితే ప్రస్తుతం విడుదల అయిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మోడల్ పేపర్లు సగటు, సగటు కంటే తక్కువ స్థాయి గల విద్యార్థులకు చాలా క్లిష్టంగా ఉన్నాయని, తొలిసారిగా పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థుల స్థాయికి తగిన విధంగా ప్రశ్నా పత్రం రూపొందించటం అవసరమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కాంపెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దెల శ్రీనివాస్ అన్నారు. ఉన్నత విద్య పరీక్షల పేపర్లలో కూడా అన్ని విభాగాలలో చాయిస్ ఇస్తున్నారని, సిబిఎస్‌ఈలో పరీక్షకు, పరీక్షకు మధ్య సెలవులు ఇస్తారని, ఎస్ఎస్‌సిపరీక్షల్లో సైతం ఆ విధానాలు అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి, పాఠశాల విద్యా డైరెక్టర్‌కు, ఎస్సీఈఆర్‌టి డైరెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్యార్థి నాయకులు బాలసాని లెనిన్ పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం, చుట్టూ పక్కల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు డయాలసిస్‌తో ఇబ్బంది పడుతున్నారని, వారు హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు డయాలసిస్ కోసం వెళ్తున్నారని, వారి కోసం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

